గ్రూప్ 4 పరీక్షకు గజ్వేల్ నుంచి స్పెషల్ బస్సులు





నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

జూలై 1న ప్రభుత్వం నిర్వహించే గ్రూప్ 4 పరీక్షలకు రెండు సెషన్లలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో నుండి ప్రత్యేక బస్సులు నడపడం జరుగుతుందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ బి.సురేఖ అన్నారు. గురువారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జులై 1న ప్రభుత్వం నిర్వహించే గ్రూప్ 4 పరీక్షలకు ఉదయం, మధ్యాహ్నం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 10 గంటలనుండి 12 గంటల 30 నిమిషాల వరకు మధ్యాహ్నం 2:30 నుండి 5 గంటల పరీక్షల సమయం వరకు బస్సులు నడుస్తాయని పేర్కొన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో నుండి సంగారెడ్డి జేబీఎస్ సిద్దిపేట గజ్వేల్ లో ఉన్నటువంటి ఎడ్యుకేషనల్ హబ్ లకు ప్రత్యేక బస్సులు ఉన్నాయని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులకు గజ్వేల్, ప్రజ్ఞాపూర్ బస్ స్టాప్ లలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అంతేకాకుండా ఏ సమాచారం కోసమైనా మే హై హెల్ప్ యు సెంటర్ ను సంప్రదించాలని కోరారు. ఆర్టీసీ సంస్థ అందరికీ అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు ఎప్పుడు ముందుంటుందన్నారు.

ఆర్టీసీ సేవలను విస్తృతం చేస్తాం

నవ తెలంగాణ -గజ్వేల్ : ప్రజలకు ఉపయోగపడే విధంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎండి సజ్జనార్ ఆదేశాల అనుసారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిఎం సురేఖ గ్రామ విలేజ్ బస్ ఆఫీసర్లను నియమించారు. గజ్వేల్ మండలం జాలిగామలో జరిగిన సభలో విలేజ్ బస్ ఆఫీసర్ జయేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ రాయితీలు బస్సు పాసులు శుభకార్యాలకు ఆర్టీసీ బస్సులను బుక్ చేయాలని కోరారు. ఏదైనా సమస్యలున్నా ప్రజల వద్దకే వచ్చి పరిష్కరిస్తామని , మహిళలకు వృద్ధులకు ఉపయోగపడే టీ 9 60 గురించి తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివయ్య, ఎంపీటీసీ రాజిరెడ్డి పాల్గొన్నారు.

పొలిటికల్ హైడ్రామా

సంగారెడ్డి జిల్లాలో పొలిటికల్ హైడ్రామా మొదలైంది. పార్టీలు మారడం, ప్రత్యామ్నాయం చూసుకోవడం వంటి పరిణామాలు శరవేగంగా జరుగుతున్నాయి. సంగారెడ్డి కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి బీఆర్ఎస్‌లో చేరుతారనే ప్రచారం ఊపందుకుంది. అది జరగకముందే బీఆర్ఎస్‌లో ఉన్న నాయకుల్లో కలవరం మొదలైంది. జగ్గారెడ్డి బీఆర్ఎస్‌లో చేరితే మా సంగతి ఏంటనే చర్చకు తెరలేపారు. ఆయనతో ఏగలేకనే తాము బీఆర్ఎస్‌లో చేరామని, ఇప్పుడు ఆయన బీఆర్ఎస్‌లోకి వస్తే మళ్లీ భరించాలా? అంటూ ప్రశ్నిస్తున్నారు. మరోపక్క జూలై 3న జగ్గారెడ్డి బీఆర్ఎస్‌లో చేరొచ్చనే చర్చ వినిపిస్తుంది. అదే జరిగితే చింత ప్రభాకర్ దారెటనే చర్చ కూడా మొదలైంది.

- బీఆర్ఎస్‌లోకి జగ్గారెడ్డి రావడం ఖాయమంటూ ప్రచారం
- కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం ఎవరనేదానిపై ఆరా
- టికెట్ కోసం ఓ మైనార్టీ నాయకుడి ప్రయత్నం
- బీఆర్ఎస్ నేతల రహస్య మంతనాలు
- జగ్గారెడ్డి వస్తే చింత ప్రభాకర్ దారెటు?



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి నియోజకవర్గ రాజకీయం సరకందాయంలో పడింది. ఇప్పటి వరకు బీఆర్ఎస్‌లో టికెట్ ఎవరికొస్తుందనే చర్చ ఉండేది. ఎవరికి వారే ఆశావహులు టికెట్ కోసం ప్రయత్నాలు సాగించారు. ఉన్నట్టుండి బీఆర్ఎస్ అధిష్టానం ఆపరేషన్ ఆకర్ష్‌కు తెరలేపింది. అరడజన్‌కుపైగా బీఆర్ఎస్ నాయకులు ఆయా సామాజిక నేపథ్యంతో టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. తమ బలమేంటో చాటుకునేందుకు వివిధ సందర్భాల్లో కార్యక్రమాలు చేస్తూ వచ్చారు. విస్తృత ప్రచారం ద్వారా జనంలోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. ఇదంతా ఇంటి పోరులా ఉండేది. ఒకే పార్టీలో ఐదారుగురు టికెట్ కోసం పోటీ పడడం సహజం. అయితే వీరందరి అంచనాలకు అందని విధంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేకు బీఆర్ఎస్ అధిష్టానం గాలమేసినట్లు తెలుస్తోంది. ఆపరేషన్ ఆకర్ష్ సక్సెస్ అయితే బీఆర్ఎస్ నేతలందరికీ నిరాశ తప్పదంటున్నారు. జగ్గారెడ్డి విషయంలో జూలై మొదటి వారంలోపు ఓ క్లారిటీ రావచ్చంటున్నారు.

బీఆర్ఎస్‌లోకి జగ్గారెడ్డి?

కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సంగారెడ్డి ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి బీఆర్ఎస్‌లో చేరుతారంటూ జోరుగా ప్రచారం సాగుతోంది. జూలై 3న ఆయన పార్టీలో చేరేందుకు రంగం సిద్ధమైందంటున్నారు. రేవంత్‌రెడ్డితో విభేదించే జగ్గారెడ్డి ఢిల్లీలో జరిగిన స్ట్రాటజీ మీటింగ్‌కు హాజరయ్యారు. ఆయనతో రాహుల్‌గాంధీ ప్రత్యేకంగా మాట్లాడారు. అయినా ఢిల్లీటూర్ తర్వాత కూడా జగ్గారెడ్డి కాంగ్రెస్‌లో కొనసాగే అవకాశాల్లేవంటున్నారు. పొంగులేటి బ్యాచ్ కాంగ్రెస్‌లో చేరడం ఆ పార్టీకి కొత్త ఊపు తెచ్చేలోపే కాంగ్రెస్ సంతోషాన్ని ఆవిరి చేసేందుకు బీఆర్ఎస్ అధినేత వ్యూహరచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ పాచికలో భాగంగా జగారెడ్డిని బీఆర్ఎస్‌లో చేర్చుకోనున్నట్లు చెబుతున్నారు. సీఎం కేసీఆర్ స్వంత జిల్లాకు చెందిన జగ్గారెడ్డిని బీఆర్ఎస్‌లో చేర్చుకోవడం ద్వారా ఉమ్మడి మెదక్‌లో మొత్తం సీట్లను దక్కించుకోవచ్చనే అంచనాలో బీఆర్ఎస్ వ్యూహంగా చెబుతున్నారు. మరో పక్క సంగారెడ్డి నుంచి బీఆర్ఎస్ తరపున పోటీ చేయాల్సిన చింత ప్రభాకర్ అనారోగ్యం పాలయ్యారు. ఆయన కొంత కాలంగా కార్యక్రమాల్లో పాల్గొంటున్నప్పటికీ యాక్టివ్‌గా రాజకియాల్ని నడిపే పరిస్థితి లేదు. అందుకే ప్రత్యామ్నాయాన్ని సొంత పార్టీలో కాకుండా పక్క పార్టీ కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే జగ్గారెడ్డిని ఎంచుకున్నట్లు తెలుస్తోంది.

జగ్గారెడ్డితో ఏగేదెట్లా?

జగ్గారెడ్డి కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరుతారనే సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు బుధవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. నియోజకవర్గంలోని మండల, మున్సిపాలిటీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. జగ్గారెడ్డితో ఏగలేకనే తాము బీఆర్ఎస్‌లో చేరామని, మళ్లీ ఆయన్నే తెచ్చి మా నెత్తిన పెడితే ఎలా అంటూ కొందరు మదన పడ్డారు. జగ్గారెడ్డికి కాకుండా చింత ప్రభాకర్‌కే టికెట్ ఇవ్వాలని సమావేశంలో పాల్గొన్న వాళ్లల్లో ఎక్కువ మంది అభిప్రాయపడగా... కొందరు మాత్రం పార్టీ టికెట్ ఎవరికిచ్చినా పనిచేస్తామంటూ స్పష్టం చేశారు. ఈ సమావేశం నడిపిందెవరనే దానిపై బీఆర్ఎస్ అధిష్టానం ఆరా తీస్తుంది. చింత ప్రభాకర్ ప్రమేయం లేకుండానే సమావేశం జరిగిందా? జగ్గారెడ్డిపై ఉన్న వ్యతిరేకతను అధిష్టానం దృష్టికి తెచ్చేందుకు సమావేశమయ్యారా? అనేది చర్చనీయాంశంగా మారింది.

చింత ప్రభాకర్ దారెటనే చర్చ

బీఆర్ఎస్ టికెట్ చింత ప్రభాకర్‌కే ఇస్తరనే విషయంలో ఎవరికీ అనుమానంలేదు. ఇప్పటికీ ఆయనకే తొలి ప్రాధాన్యత ఉంది. గెలుపే లక్ష్యంగా బావిస్తున్న కేసీఆర్ చింత ప్రభాకర్ అనారోగ్య సమస్య నేపథ్యంలోనే జగ్గారెడ్డిని తెరమీదికి తీసుకొస్తున్నట్లు చెబుతున్నారు. ఎంతో ఆశతో ఉన్న చింత ప్రభాకర్ పక్కన పెట్టి జగ్గారెడ్డికి టికెట్ ఇస్తే ఆయన పార్టీలోనే ఉండి జగ్గారెడ్డి గెలుపు కోసం పని చేస్తారా? లేదంటే మరో దారి చూసుకుంటారా? అనే చర్చ మొదలైంది. జగ్గారెడ్డి బీఆర్ఎస్‌లోకి పోతే కాంగ్రెస్ నుంచి టికెట్ కోసం ఓ మైనార్టీకి చెందిన నాయకుడు ప్రయత్నిస్తున్నారు.

జగ్గారెడ్డి పార్టీ మారితే బీజేపీ నేత విజయశాంతిని కాంగ్రెస్‌లో చేర్చుకుని సంగారెడ్డి నుంచి పోటీ చేయించాలనే వ్యూహంలో రేవంత్‌రెడ్డి ఉన్నట్లు మరో ప్రచారం సాగుతోంది. లేదా చింత ప్రభాకర్‌కు బలమైన అనుచరగణం ఉన్నందున ఆయన్నేమన్నా పరిశీలిస్తారా? అనే చర్చ పొలిటికల్ సర్కిల్‌లో చక్కర్లు కొడుతోంది.

గీతంలో ఘనంగా జాతీయ గణాంక దినోత్సవం




నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లో గురువారం 'జాతీయ గణాంకాల దినోత్సవాన్ని' ఘనంగా నిర్వహించారు. వర్చువల్ విధానంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌లోని భారత గణాంక సంస్థకు చెందిన డాక్టర్ జీఎస్ఆర్ మూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 'కటింగ్ స్టాక్ సమస్య'ను ఆయన విశదీకరించారు. ఇది అనేక నిర్ణయాలు తీసుకోవడానికి ఉపకరిస్తుందన్నారు. విద్యార్థులను అత్యంత ఆకర్షణీయమైన, కీలకమైన పాఠ్యాంశం వైపు ఆకర్షించడానికి ఉద్దేశించిన 'సరైన నిర్ణయాలు తీసుకోవడానికి గణితశాస్త్ర ప్రోగ్రామింగ్' గురించి డాక్టర్ మూర్తి వివరించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ దత్తాత్రి కె.నగేష అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గణితశాస్త్ర విభాగాధి పతి డాక్టర్ ఎం.రెజా, సీనియర్ అధ్యాపకుడు ప్రొఫెసర్ బి.ఎం. నాయుడు పాల్గొన్నారు. గీతం గణాంక ఆచార్యులు డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి, డాక్టర్ కె. అనిల్ కుమార్, శివ, అతిథిలతో కూడిన విద్యార్థి బందం ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. పలువురు అధ్యాపకులు, విద్యార్థులు ఈ ఆన్‌లైన్ వేడుకలో పాల్గొన్నారు.

మహలనోబిస్ గురించి

భారతీయ శాస్త్రవేత్త, గణాంకవేత్త ప్రశాంత చంద్ర మహలనోబిస్ స్వేచ్ఛా భారతదేశం మొదటి ప్రణాళికా సంఘంలో పనిచేశారు. ఒక పెద్ద నమూనా సర్వేను రూపొందించడంలో, మహలనోబిస్ దూరాన్ని గుర్తించ డంలో ఆయన ప్రసిద్ధి చెందారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్టాటిస్టిక్స్‌ను స్థాపించి ఆంత్రోపోమెట్రీ రంగానికి తనవ ంతు సహకారం అందించారు. గణాంక రంగానికి చేసిన సేవలకు గుర్తింపుగా పలు పురస్కారాలు, బహుమతులను అందుకున్నారు.

చిరు జల్లులకు బురదయం



నవతెలంగాణ జిన్నారం

జిన్నారం మండల పరిధిలోని మంగంపేట్ గ్రామంలోని ఓ వార్డులో వర్షం పడితే దారంతా బురదమయం గా మారినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని మంగంపేట బీజేపీ అధ్యక్షులు మాచబోయిన శ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. బురదమ యంగా మారిన దారిని చూస్తున్నారే తప్ప సమస్యకు పరిష్కారం మాత్రం ఆలోచించడం లేదన్నారు. ఇప్పటికైనా స్థానిక గ్రామపంచాయతీ పాలకవర్గం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

కొమురవెల్లి రైల్వేస్టేషన్ ఏర్పాటుకు వినతి



నవ తెలంగాణ కొమురవెల్లి


కొమురవెల్లి రైల్వేస్టేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలకు బిజెపి నేతలు వినతి పత్రం అందించారు. గురువారం కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వేలైన్‌ను పరిశీలించారు. స్టేషన్ ఏర్పాటుకు అనుకూలంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్ గౌడ్, ఉడుత మల్లేశం యాదవ్, ఆలయ డైరెక్టర్ సౌజన్య రెడ్డి, నాయకులు రాందాస్, సనాది కర్ణాకర్, కటకం అమరేందర్ తదితరులు ఉన్నారు

గ్రూప్-4 పరీక్షకు ప్రత్యేక బస్సులు

నవ తెలంగాణ - సిద్దిపేట

జూలై 1న జరిగే గ్రూప్-4 పరీక్షలకు ప్రత్యేక బస్సులను నడిపిస్తున్నట్లు డిపో మేనేజరు సుఖేందర్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ జిల్లా పరిధిలో దాదాపు 26 వేల మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, సిద్దిపేట డిపో పరిధిలో దాదాపు 17,500, దుబ్బాక డిపో పరిధిలో 1,600 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి టి.ఎస్.ఆర్.టి.సి చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, ఆర్టీసీ ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు పరీక్షా కేంద్రానికి చేరుకోవడానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సిద్దిపేట పరిసర ప్రాంతాలైన కొండపాక 3 బస్సులు, ఎన్సాంపల్లి 6 ట్రిప్పులు, చేర్యాలకు 3 బస్సులు, చిన్నకోడూరు, పొన్నాల ఇందూర్ కాలేజీకు ప్రత్యేక బస్సులు కేవలం సాధారణ చార్జీలతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బస్సులన్నీ ఉదయం 6 గంటల నుండి సిద్దిపేట మాడ్రన్ బస్ స్టేషన్ నుండి బయలుదేరుతాయని తెలిపారు. సాయంత్రం మళ్లీ పరీక్ష అయిన తర్వాత ఆ బస్సుల ద్వారా బస్‌స్టేషన్ కు చేర్చబడుతుందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం సిద్దిపేట బస్‌స్టేషన్‌లో ప్రత్యేక సేవ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్య కూడలిలో అభ్యర్థులకు తగిన సమాచారం ఇస్తామన్నారు. గ్రూప్-4 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు టిఎస్ఆర్టిసి అందించే సౌకర్యాలను వినియోగించుకోవాలని, ప్రైవేటు వాహనాలలో ప్రయాణించి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని కోరారు.


కొమ్మూరిని విమర్శించే అర్హత బీఆర్ఎస్ నాయకులకు లేదు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల ప్రాంత అభివృద్ధి కోసం పనిచేసిన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని విమర్శించే అర్హత బీఆర్ఎస్ నాయకులకు లేదని మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు అన్నారు. మండల కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చేర్యాల పెద్ద చెరువు మత్తడి ఆవరణ స్థలాన్ని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కూతురు తుల్జా భవాని రెడ్డి ప్రజలకు అప్పగించి తన తండ్రి చేసిన తప్పును సరి దిద్దితే స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే మెప్పు పొందేందుకు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేయడం తగదన్నారు. ఆడబిడ్డలను అడ్డం పెట్టుకొని అరాచక రాజకీయాలకు పాల్పడే వారెవరో ప్రజలకు తెలుసన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో లేనివాళ్లు ప్రస్తుతం అధికారగర్వంతో వ్యవహరిస్తున్నారని, మండలానికి కొంతమంది ఏజెంట్లుగా మారి అరాచకాలకు పాల్పడుతున్న విషయాన్ని ఎవరూ మర్చిపోలేరన్నారు. ప్రతాప్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఉడుముల బాల్ రెడ్డి, మంజ మల్లేశం,కాశెట్టి ఉపేందర్, వెలుగల దుర్గయ్య, బుట్టి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి



నవ తెలంగాణ-మద్దూరు

చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా వెంటనే ప్రకటించాలని జేఏసీ కన్వీనర్ రామగళ్ల పరమేశ్వర్, మద్దూరు జెడ్పిటిసి గిరికొండ రెడ్డి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మద్దూరు మండల కేంద్రంలో చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేర్యాల ప్రాంతం ప్రజలు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చేశారని, 1969లో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసి పోలీస్ కాల్పుల్లో సైతం ఇద్దరు వీరమరణం పొందిన ప్రాంతమన్నారు. ఆ పోరాట స్ఫూర్తి తోనే చేర్యాలను రెవెన్యూ డివిజన్ సాధించేందుకు గ్రామ గ్రామాన ప్రజలను ఏకం చేయాలని కోరారు. 2026లో కొత్త నియోజకవర్గాలు ఏర్పాటు అవుతున్న తరుణంలో ఎన్నికల సమయంలో ప్రజలు నాయకులను నిలదీయాలని, ఓటు మీకు డివిజన్ మాకు అనే నినాదం ప్రజలు పెట్టుకోవాలని అప్పుడే రెవెన్యూ డివిజన్ సాధన సాధ్యమవుతుందని అన్నారు. జేఏసీ నాయకులు ఇమ్మడి ఆగం రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, మాజీ సర్పంచులు రామడుగు బాలరాజు, మేక మల్లేశం, కామిడీ జీవన్ రెడ్డి, జేఏసీ నాయకులు గద్దల మహేందర్, కనక చంద్రం, పుల్లూరి రాజు, ఇరి భూమయ్య పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు











నవతెలంగాణ - పటాన్ చెరు

త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను ముస్లింలు శుక్రవారం పటాన్‌చెరు పారిశ్రామికాడలో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఉదయమే ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. బక్రీద్ పర్వదినం పురస్కరించుకొని పటాన్ చెరు పట్టణంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తన నివాసంలో ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అల్లా ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడు ఉండాలని ఆకాంక్షించారు. మినీ ఇండియాగా పేరొందిన పటాన్ చెరు నియోజకవర్గంలో దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు కలిసిమెలిసి జీవించడంతో పాటు అన్ని పండుగలు కలిసి నిర్వహించుకుంటున్నారని చెప్పారు. పట్టణంలోని సయ్యద్ హజరత్ మురాద్ అలీషా దర్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి పాల్గొని ముస్లింలకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-చేర్యాల: మండల కేంద్రంలోని జామా మసీదు తో పాటు మదీనా మసీదు, షాది ఖానాలలో గురువారం బక్రీద్ పండుగ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మసీదుల వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మసీదు కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ బడేమియా ఆధ్వర్యంలో జామా మసీదు వద్ద నమాజ్ ప్రార్థనల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పాడి పంటలు చల్లగా ఉండి ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా వేడుకున్నట్లు తెలిపారు.ప్రత్యేక ప్రార్థనల అనంతరం కులమతాలకతీతంగా బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

నవ తెలంగాణ - సిద్దిపేట: బక్రీద్ పండుగను పురస్కరించుకుని సిద్దిపేట పట్టణ మెదక్ రోడ్ లో గల ఈద్గా వద్ద, ఇతర ప్రాంతాలలో ముస్లింలు ప్రార్థన నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ ని మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సును ఆత్మీయ ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పట్టణ కౌన్సిలర్లు ,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు: బక్రీద్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులు ఈదుగా వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు

నవతెలంగాణ-నంగునూరు: నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గురువారం బక్రీద్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే ఆయా గ్రామాల్లో ప్రార్థన మందిరానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. మండల పరిధిలోని నంగునూరు, పాలమాకుల, రాజగోపాల్ పేట, నర్మెట, నాగరాజ్ పల్లి, తిమ్మాయిపల్లి తదితర గ్రామాల్లో ఈద్గాలో ముస్లింలు పాల్గొన్నారు. ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. తొలి ఏకాదశి, బక్రీద్ పండుగ ఒకే రోజున రావడంతో ప్రతి చోట సందడిగా ఉంది. ప్రజాప్రతినిధులు, నాయకులు బక్రీద్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు రహీం పాషా, అజీజ్, గఫూర్, ఇమ్రాన్,జహీర్ కమాల్ షరీఫ్,సల్మాన్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

'గౌరవెల్లి'కి గోదావరి







- మురిసిన ఎడారి
- సస్యశ్యామలం కాబోతున్న మెట్టప్రాంతం
- 16 ఏళ్ల కల నెరవేరిన వేళ
- ట్రయల్ రన్ ప్రారంభించిన ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

నవతెలంగాణ-అక్కన్నపేట

దశాబ్దాల కలకు నెరవేరింది. మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గం సస్యశ్యామలం కాబోతోంది. గోదావరి జలాలతో గౌరవెల్లి జలాశయం కళకళలాడుతోంది. అక్కన్నపేట మండలం గౌరవెల్లి ప్రాజెక్టు మోటార్‌ను ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంతం ఒకప్పుడు ఎడారిలా ఉండేదని, గోదావరి జలాలతో సస్యశ్యామలం కాబోతుందని ఆకాంక్షించారు. తెలంగాణ రాకముందు నియోజకవర్గంలో రైతుల పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. 2009 నుంచి 2014 వరకు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉందని, అప్పుడు మొదలుపెట్టిన ఈ ప్రాజెక్టు నుండి కాంగ్రెస్ నాయకులు తట్టెడు మట్టి కూడా తీయలేదని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో ప్రాజెక్టు సామర్థ్యాన్ని పెంచి పూర్తి చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ఎమ్మెల్యే ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డికి ఎంతో సన్నిహితుడైనా ప్రాజెక్టు పూర్తి చేయలేకపోయారని, అలాంటి వీరు మమ్మల్ని విమర్శించడం బాధాకరమన్నారు. పేదలను ఏనాడూ పట్టించుకోలేదని ఆరోపించారు. కెసిఆర్ నాయకత్వంలో హుస్నాబాద్ నియోజకవర్గంలో ఆర్డీవో కార్యాలయం, 16 సబ్ స్టేషన్లు, ఏసీపీ కార్యాలయం, ఆర్ అండ్ బి, మోడల్ స్కూల్, పాలిటెక్నిక్ కళాశాల, ఎస్సీ,ఎస్టీ,బీసీ రెసిడెన్షియల్ స్కూల్స్, డిగ్రీ కాలేజెస్, ఇంటిగ్రేటెడ్ ఆఫీసులు, ప్రతి గ్రామానికి లింకు రోడ్లు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలు ఎన్నో అందించామని తెలిపారు. 60 ఏళ్ల పాలించిన కాంగ్రెస్ ఎలాంటి అభివృద్ధి చేయకపోగా దయ్యాలు వేదాలు వల్లించినట్లు అభివృద్ధి గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. హుస్నాబాద్ పట్టణాన్ని గ్రామపంచాయతీ నుండి నగరపాలక సంస్థ, మున్సిపాలిటీగా చేసుకున్న ఘనత ఎవరిదని ప్రశ్నించారు. 10 ఏళ్ల కింద హుస్నాబాద్ ఏ విధంగా ఉండేది, ఇప్పుడు ఎలా ఉందనేది ప్రజలు చూస్తున్నారని, రాబోవు ఎన్నికల్లో ప్రజలు ప్రతిపక్షాలకు తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. ప్రాజెక్టు కోసం సహకరించిన నిర్వాసితులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ సుధీర్ కుమార్, హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎడబోయిన రజని తిరుపతిరెడ్డి, హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట ఎంపీపీలు మాలోతు లక్ష్మీ బీలు నాయక్, లకావత్ మానస, కొప్పుల కీర్తి సురేష్, జడ్పిటిసిలు భూక్య మంగ శ్రీనివాస్, బిల్ల వెంకటరెడ్డి, నాగశ్యామల మధుసూదన్ రావు, ఇరిగేషన్ డిఈ రాములు నాయక్, హుస్నాబాద్, అక్కన్నపేట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వంగ వెంకట్ రామ్ రెడ్డి, పెసరు సాంబరాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు కాసర్ల అశోక్ బాబు, లింగాల సాయన్న తదితరులు పాల్గొన్నారు.


నేటి తరానికి చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయకం

పాశమైలారంలో చాకలి ఐలమ్మ విగ్రహవిష్కరణలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



నవతెలంగాణ-పటాన్‌చెరు

తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముఖ్య మంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని, అదే స్ఫూర్తితో పటాన్ చెరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలం పాశమైలారం గ్రామ చౌరస్తాలో ఇంచార్జ్ సర్పంచ్ మోటే కష్ణ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, రజక సంఘం ప్రతినిధులు, ప్రజలతో కలిసి ఎమ్మెల్యే గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహనీయుల పోరాట చరిత్రను నేటి తరాలకు తెలియచెప్పాలన్న ఉద్దేశంతో విగ్రహాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం జరిపిన చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తున్న ఘనత ముఖ్య మంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. పటాన్ చెరులోని సాకి చెరువు కట్టపై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, చంద్ర శేకర్ రెడ్డి, నవీన్ రెడ్డి, గ్రామ ప్రజా ప్రతినిధులు, రజక సంఘం ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



భీమ్ ఆర్మీ నేతపై కాల్పులు హేయనీయం

నవతెలంగాణ-సంగారెడ్డి

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోనీ సహరాన్ పురాలో భీమ్ ఆర్మీ వ్యవస్థాపక అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆజాద్ పై కాల్పులు జరపడం హేయమైన చర్య అని.. ఈ కాల్పులను కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్ మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రజాస్వామ్యంపై ఖూనీ జరుగుతున్నదన్నారు. దేశంలో అంబెద్కర్ ఆశయాలు, సామాజిక వర్గాల హక్కుల కోసం పోరాడుతున్న చంద్రశేకర్ అజాద్‌పై కాల్పులు జరిపి హత్యకు ప్రయత్నించిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో గన్ కల్చర్, మాఫియా గ్యాంగ్‌లు పేదలపై దౌర్జన్యాలు చేస్తుంటే.. అజాద్ పేదల కోసం పోరాడుతుండడంతో ఓర్వలేక హత్యకు కుట్ర పన్నారన్నారు. పేదలపై బుల్డోజర్‌లు పెట్టి యోగి ఆదిత్యనాథ్ పాలన నడుపుతున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్య హక్కులు హరిస్తున్నారిన విమర్శించారు. చంద్రశేఖర్ ఆజాద్‌పై జరిగిన ఈ దాడిని దేశవ్యాప్తంగా అంబేద్కర్ వాదులు, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలన్నారు.

ఇండ్లు కూలిన కుటుంబాలకు చెక్కులు అందజేత



నవతెలంగాణ-నారాయణఖేడ్

నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో గతంలో అకాల వర్షాలకు గానీ, ప్రమాదవశాత్తూ ఇండ్లు కూలిన కుటుంబాలకు రూ.3,000 చెక్కులను ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి గురువారం పంపిణీ చేశారు. నారాయణఖేడ్ మండలంలోని నాగాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరికి, చాప్ట - కె గ్రామానికి చెందిన ముగ్గురికి, పీర్లతాండాకు చెందిన ఇద్దరు లబ్దిదారులకు ఈ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, ఎంపీపీ తనయులు క్రర రమేష్ చౌహాన్, బీఆర్ఎస్ కంగ్టి మండలాధ్యక్షులు గంగారాం, సర్పంచ్ సంగమ్మ సంగప్ప, పీర్లతాండా సర్పంచ్ రాజేష్ చౌహాన్, ర్యాకల్ ఉపసర్పంచ్ జైపాల్ యాదవ్, నాయకులు భూమయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ బ్యాంకు నిర్మాణానికి స్థల పరిశీలన



నవతెలంగాణ-నారాయణఖేడ్

ఖేడ్ పట్టణంలో డీసీసీ బ్యాంకు నిర్మాణానికి ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఆదేశాలతో రెవెన్యూ అధికారులు గురువారం స్థల పరిశీలన చేపట్టారు. ఆర్ఐ మాధవరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రాజు పటేల్, డీసీసీ బ్యాంక్ మేనేజర్ కలిముద్దీన్, ఫీల్డ్ అసిస్టెంట్ నాగేందర్, సర్వేయర్ రామ్మోహన్‌లు నారాయణఖేడ్ పట్టణంలోని పాత గ్రామపంచాయతీ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. బ్యాంకు నిర్మాణానికి 500 స్క్వేర్ యార్డ్స్ అవసరం ఉందని అధికారులు అంచనా వేయగా.. అందుకు సంబంధించి ఎమ్మెల్యే ఆదేశాలతో అధి కాంపలు ఈ స్థలాన్ని పరిశీలించి సర్వే చేశారు. ఇప్పటివరకు నారాయణఖేడ్‌లో డీసీసీ బ్యాంకు ప్రయివేటు అద్దె భవనాల్లో కొనసాగుతూ వస్తుంది. ఈ విషయాన్ని గుర్తించిన ఎమ్మెల్యే సంబంధిత జిల్లా అధికారులతో చర్చించి.. నూతన భవన నిర్మాణానికి నిధుల మంజూరీ కోసం కృషి చేస్తున్నారు. కాగా సొంత భవనాల్లో డీసీసీ బ్యాంక్ భవనం నిర్మించడం పట్ల నియోజకవర్గ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సంగన్న కుటుంబానికి అండగా ఉంటాం



నవతెలంగాణ-జహీరాబాద్

సంగన్న కుటుంబానికి తాము ఎల్లవేళలా అండగా ఉంటామని జిల్లా గెజిటెడ్ ఆఫీసర్ సంఘం అధ్యక్షులు డాక్టర్ వైద్యనాథ్ అన్నారు. ఝరా సంగం నుంచు సంగన్న ఇటీవల మరణించగా.. అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గురువారం సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సభలో సంగన్న జీవిత విశేషాలు సామాజిక సేవలను కొనియా డారు. ఈ సందర్భంగా వైద్యనాథ్ మాట్లాడుతూ.. సంగన్న మరణించినప్పటికీ మనలో ఇంకా జీవించి ఉన్నట్లే అనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా, అంబేద్కర్ వాదిగా, బుద్ధిష్టుగా సమసమాజ నిర్మాణం కోసం భూమి లేని 45 నిరుపేద కుటుంబాలకు 90 ఎకరాల భూమిని ప్రభుత్వం నుండి ఇప్పించడం ఆయన విజయాలకు నిదర్శన మన్నారు. సంగన్న నిబద్ధత, కార్యదీక్షత, ఇతరులు ఆదర్శంగా తీసుకొని ఆయన మార్గంలో నడవాలని కోరారు. సామాజిక ఉద్యమకారుడు ఢిల్లీ వసంత్ మాట్లా డుతూ.. సంగన్న జీవితమంతా ఉద్యమాలకే అంకితం చేశారన్నారు.దళిత సంఘా ల నాయకులు పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ స్టడీ సర్కిల్ అధ్యక్షులు డి.శ్రీనివాస అధ్యక్షత వహించగా ప్రముఖ సామాజిక వాగ్గేయ కారుడు రామచందర్ భీంవంశీ, స్టడీ సర్కిల్ ప్రధాన కార్యదర్శి ఎన్ రవికాంత్, దళిత నాయకులు పొట్పల్లి బాలరాజ్, కర్ణం రవికుమార్, కండెం నర్సింలు, బిచ్చయ్య ముకుంద్,విట్టల్ మాదినం అంజయ్య, జనార్ధన్, గడి అశోక్, సుభాష్, గోపాల్, కృష్ణ, బాలయ్య, నర్సింలు, గౌతమ్,అమృత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు

మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండు రంగారెడ్డి

కోటి రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-అమీన్‌పూర్

ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండు రంగారెడ్డి అన్నారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని సత్యకృప ఎన్‌క్లేవ్, 8వ వార్డు భ్రమరాంబికా కాలనీ, రాఘవేంద్ర కాలనీల్లో ఒక కోటి ఐదు లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీరోడ్లు, అంతర్గత మురుగు నీటి కాలువల నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. ప్రతీ కాలనీలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రజాప్రతి నిధుల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామన్నారు. అభివృద్ధి పనుల రూపకల్పనలో పూర్తి పారదర్శకతతో పని చేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ నరసింహ గౌడ్, కౌన్సిలర్లు నవనీత జగదీష్, బిజీలి రాజు, కొల్లూరి చంద్రకళ గోపాల్, ప్రమోద్ రెడ్డి, కవిత శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చౌటపురి బాలరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు రాములు, యూనుస్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీపీయూఎస్ ఆధ్వర్యంలో పద్మశాలి మ్యారేజ్ బ్యూరో



నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం(టీపీయూఎస్) ఉమ్మడి మెదక్ జిల్లా ఆధ్వర్యంలో సంగారెడ్డిలో గురువారం పద్మశాలి మ్యారేజ్ బ్యూరో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి టీపీయూఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వరులు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. భారతీయ సంస్కృతిలో వివాహం అత్యంత పవిత్రమైనదని.. జీవితంలో జరిగే ముఖ్యమైన సంఘ టనల్లో పెండ్లి ఒక్కట న్నారు. ఈ మ్యారేజ్ బ్యూరో ప్రతీ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకు మాస్టర్ డిగ్రీ అండ్ పి.జి. కాలేజ్, శాంతినగర్, కరుణా పాఠశాల ఎదురుగా సంగా రెడ్డిలో ఉంటుందన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా పద్మశాలి కుల బాంధవులు అందరూ వినియోగించుకోవాలని సూచి ంచా రు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీరం దాస్ యాదగిరి, రాష్ట్ర సంస్థాగత కార్యదర్శి శిరందాసు యాదగిరేందర్, రాష్ట్ర కార్యవర్గ కమిటీ సభ్యులు, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మామిడాల రవికుమార్, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు శ్రీ జెట్ల భాస్క ర్, ప్రధాన కార్యదర్శి అరిగె శ్రీనివాస్, ఆడెపు ఆంజనేయులు, న్యాలం శివకుమార్, ఏకనాథం, రుమాండ్ల వెంకటేశం, ముత్యాల సాయిప్రసాద్, వల్లందేశ్ శివకు మార్, జిందం వెంకటేశ్వర్లు, పులుగం శ్రీనివాస్, గోల యాదగిరి, జానకి రాం, ఈర్న భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

అనుమతుల్లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలో ప్రభుత్వ అనుమతుల్లేకుండా నడుస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) సదాశివపేట ఏరియా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఏరియా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ మాట్లా డుతూ.. ఎలాంటి అనుమతులు లేనప్పటికీ సదాశివపేటలో 'రావూస్ ఇంటర్నే షనల్' పేరుతో పాఠశాలను నడిపిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని.. ఇంత జరుగుతున్నా రావుస్ స్కూల్ యజమా న్యంపై విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అనుమతుల్లేని ఇలాంటి పాఠశాలలు ఎన్నో ఉన్నాయని ఆరోపించారు. ఆ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కూడా లేవన్నారు. అయినప్పటికీ ఫీజులు మాత్రం విపరీతంగా వసూలు చేస్తూ.. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు. అంతేకాకుండా నోటు పుస్తకాలు, యూనిఫామ్స్, పెన్నులు, పెన్సిళ్లు విక్రయిస్తూ పాఠశాలను వ్యాపార స్థలంగా మారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పాఠశాలలపై కఠిన చర్యల తీసుకోవాలని జిల్లా స్థాయి విద్యాశాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. లేనియెడల విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

యువతకు క్రికెట్ కిట్ అందజేత



నవతెలంగాణ-కొండాపూర్

బక్రీద్ పండుగను పురస్కరించుకుని బీఎస్పీ మండలా ధ్యక్షుడు మహిపాల్ ఆధ్వర్యంలో గంగారం గ్రామ యువతకు గురు వారం క్రికెట్ కిట్ అందజేశారు. ఈ సంద ర్భంగా మహిపాల్ మాట్లాడు తూ.. యువత క్రీడల్లో రాణించి మండలానికి, గ్రామానికి మంచి పేరు తీసుకురా వాలన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం కూడా లభిస్తుందన్నారు. అలాగే సేవా కార్యక్రమాలలో యువత ఆదర్శంగా నిలవాల న్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సాయిచంద్ మరణం
సామాజికోద్యమాలకు తీరని లోటు

నవతెలంగాణ-సంగారెడ్డి

సామాజిక ఉద్యమ గాయకుడు, తెలంగాణ ప్రభుత్వ గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మెన్ సాయిచంద్ అకాల మరణం సామాజికోద్యమాలకు తీరని లోటు అని సామాజిక, ప్రజా సంఘాలు నాయకులు వాపోయారు. సంగారెడ్డిలోని అమరవీరుల స్తూపం ఐబి వద్ద సామాజిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం సాయిచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. మౌనం పాటించి సంతాపాన్ని తెలిపి.. సాయిచంద్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్ ఎస్సీ, ఎస్టీ మానిటింగ్ కమిటీ సభ్యులు ఇమ్మ య్య, సంగారెడ్డి మాజీ ఎంపీపీ అశోక్, జన జాగృతి సేన జిల్లా అధ్యక్షులు బంగారు కృష్ణ, తెలంగాణ సోషల్ ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి వేణుగోపాల్ మాట్లాడుతూ.. సమాజంలో సామాజికంగా వెనుకబడిన తరగతులను చైతన్యం చేయటానికి సాయిచంద్ మధురమైన గొంతు ఎంతగానో ఉపయోగపడిం దన్నారు. చిన్న వయసులోనే గొప్ప కళాకారుడుగా ఎదిగాడన్నారు. అనేక అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభల్లో ఆయన గొంతుతో ఆలపించిన పాటలు అనేక మందికి ఉత్సాహాన్ని ఉత్తేజాన్ని నింపాయన్నారు. కుల వివక్షకు అంటరానితనానికి వ్యతిరేకంగా అనేక పాటలు పాడిన వ్యక్తి అని కొనియాడారు. భౌతికంగా సాయిచంద్ లేకపోయినా.. ఆయన ఆలపించిన గీతాలు సామాజిక మాధ్య మంలో, పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా నాయకులు బసవరాజ్ కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి.అశోక్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సురేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్, ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు మహేష్ డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు బాలరాజ్ ప్రజా సామాజిక సంఘాల నాయకులు పవన్, అనిల్, ప్రవీణ్, మహేష్, జట్టయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియల్లో పాల్గొన్న ప్రముఖులు



నవతెలంగాణ-సంగారెడ్డి

సాయిచంద్ అంతిమయాత్రలో డిప్యూటీ మండలి చైర్మెన్ బండ ప్రకాష్ ముదిరాజ్, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం, తెలంగాణ ముదిరాజ్ యూత్ జనరల్ సెక్రటరీ జగన్ పాల్గొన్నారు.

వట్‌పల్లి : సాయి చంద్ హఠాన్మరణం పట్ల మండల కేంద్రానికి చెందిన పలువురు సంతాపం వ్యక్తం చేశారు. అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ సంఘాల నాయకులు, ప్రజా సంఘాల, విద్యార్థి సంఘాల నాయకులు, మండల బీఆర్ఎఫ్ నాయకులు సాయిచంద్ చిత్రపటానికి పూల మాలలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సింలు, కేవీపీఎస్ మండలాధ్యక్షుడు జనార్ధన్, అంబేద్కర్ సంఘాల నాయకుడు దాసయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ బుద్ధిరెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శివాజీరావు తదితరులు పాల్గొన్నారు.

కల్హేర్ : మండల కేంద్రమైన కల్హేర్‌లో స్థానిక జెడ్పీటీసీ నరసింహారెడ్డి, సర్పంచ్ లక్ష్మీ బాలయ్య ఆధ్వర్యంలో సాయి చంద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సాయిచంద్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ.. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కుమ్మరి సాయిలు, మండల కో ఆప్షన్ సభ్యులు గని, ప్రశాంత్ సాగర్ స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


సంగారెడ్డి


వట్‌పల్లి


కల్హేర్


ఇటీవల పటాన్‌చెరులో జరిగిన సమావేశంలోని ఫోటో..

నివాళ్లర్పించిన ఎమ్మెల్యే జీఎంఆర్

నవతెలంగాణ-పటాన్‌చెరు

సాయిచంద్ అకాల మరణం పట్ల పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గానంతో, ధూమ్ ధామ్ పాటలతో తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించడంతో పాటు, గొప్ప నాయకుడిగా ఎదిగే క్రమంలో మృతి చెందడం తనను తీవ్రంగా కలచివే సిందన్నారు. ఇటీవల పటాన్‌చెరులో నిర్వ హించిన సీఎం కేసీఆర్ సభలో అంతా తానై తన పాట లతో ప్రజలందరినీ చైతన్యపరచడంతో పాటు, పటాన్‌చె రువులో ఏ కార్యక్రమం నిర్వహించిన అన్నా నేను వస్తానం టూ ఆప్యాయంగా కార్యక్రమాలకు హాజరయ్యే వాడని గుర్తు చేశారు. ఆయన మరణం వ్యక్తిగతంగా తనకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం గొప్ప కళాకారుడిని కోల్పోయిందని.. ఆయన కుటుంబానికి సానుభూతిని తెలిపారు.

భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయమే ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనం తరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలి పారు. బక్రీద్ పర్వదినం పురస్కరించుకొని పటాన్‌చెరు పట్టణంలో ఎమ్మెల్యే మహి పాల్ రెడ్డి తన నివాసంలో ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అల్లా ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడు ఉండాలని ఆకాంక్షించారు. మినీ ఇండియాగా పేరొందిన పటాన్‌చెరు నియోజకవర్గంలో దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు కలిసి మెలిసి జీవించడంతో పాటు అన్ని పండుగలు కలిసి జరుపు కుంటారని చెప్పారు. గంగా జమున తెహజీబ్ సంస్కృతికి తెలంగాణ నిదర్శనం అన్నారు. పట్టణంలోని సయ్యద్ హజ రత్ మురాద్ అలీషా దర్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థ నల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి పాల్గొని, ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

సంగారెడ్డి : సంగారెడ్డి హాస్టల్ గడ్డ వద్ద గల ఈద్గా ప్రార్థన స్థలం వద్ద పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థన నిర్వహించి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేశారు. సంగారెడ్డి డీఎస్పీ రవీంద్రారెడ్డి ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

వట్‌పల్లి : మండలంలోని ఆయా గ్రామాల్లో ముస్లింలు బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటల సమయంలో మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం డప్పు చప్పులతో మధ్య గ్రామాల్లోని పురవీధుల గుండా ర్యాలీగా వెళ్తూ.. గ్రామ స్తులతో ఆలింగానం చేసుకుంటూ కుల మతాలకు అతీతం గా బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతూ ముందుకు సాగారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని గ్రామాల్లో పోలీసులు ముందు జాగ్రత్తగా పర్యవేక్షించారు.

గుమ్మడిదల : మండల పరిధిలోనిఅన్నారం, బొంతపల్లి, నల్లవల్లి, కానుకుంట, గుమ్మడిదల తదితర గ్రామాల్లో ముస్లిం మైనార్టీ సోదరులు బక్రీద్ పర్వదినాన్ని ఘనంగా జరిపారు. ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేసి అనంతరం ఒకరినొకరికి బక్రీద్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

న్యాల్‌కల్ : మండల పరిధిలోని పలు గ్రామాల్లో ముస్లిం సోదరులు బక్రీద్ సందర్భంగా నూతన వస్త్రాలు ధరించి.. ఈద్గాల వద్ద ప్రత్యేక నమాజు చేశారు. యువకులు, ప్రజా ప్రతినిధులను కలుసుకొని శుభాకాంక్షలు చెప్పుకున్నారు.


పటాన్‌చెరు


గుమ్మడిదల


సంగారెడ్డి


సంగారెడ్డి


వట్‌పల్లి

కార్యకర్తలే పార్టీకి బలం



నవతెలంగాణ-జిన్నారం

బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలం అని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మండలం మంగంపేట గ్రామానికి చెందిన ఎస్ఎంఆర్ యువసేన కార్యకర్తలు రామకోటి, రాజేష్, సిద్ధు, సాయి, నరేష్, అఖిల్, బృందం గురువారం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన యువకులందరినీ ఎమ్మెల్యే, సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత నేత జిన్నారం వెంకటేశం గౌడ్‌లు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామన్నారు. ఎమ్మెల్యే జీఎంఆర్ నాయకత్వంలో మంగంపేట గ్రామంలో పార్టీ పటిష్టతకు అహర్నిశలు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా నియోజకవర్గంలో పనిచేస్తున్నామన్నారు. పార్టీలో పని చేసే ప్రతీ కార్యకర్తకు గుర్తింపును ఇచ్చే ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మంగంపేట సర్పంచ్ ప్రశాంతి నరేందర్, పార్టీ మండలాధ్యక్షులు రాజేష్, నాగరాజు, ఆదర్శ్, లక్ష్మణరావు, రవి కుమార్,రాజు తదితరులు పాల్గొన్నారు.

గుంతల రోడ్డులో బోల్తా పడిన పత్తి లారీ



నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలోని మేడికుంద శివారులోని రాయిపల్లి-అల్లాదుర్గం రోడ్డుపై పెద్ద పెద్ద గుంతల ఏర్పడి ప్రమాదకరంగా మారడంతో.. గురువారం మధ్యరాత్రి పత్తి లారీ బోల్తా పడింది. డ్రైవర్ చాక చాక్యంతో క్లీనర్, డ్రైవర్ ప్రాణాలతో బయటపడ్డారు. పత్తి వ్యాపారస్తులు కేరూర్ బిజిలిపూర్ గ్రామాల్లో రైతుల వద్ద పత్తిని కొనుగోలు చేసి.. బిజిలిపురం నుంచి వట్‌పల్లి మీదుగా రంసన్‌పల్లి పత్తి మిల్లుకు పత్తిని తరలిస్తున్న క్రమంలో ఈ దుర్ఘటన చోటు చేసుకున్నది. రెండ్రోజులుగా చిరుజల్లులు కురుస్తున్న క్రమంలో రోడ్డుపై వేసిన మొరం లోపలికి దిగిపోయి గుంతల్లో నీరు నిలిచి చెరువులను తలపిస్తున్నది. ఇదే రోడ్డుపై బుధవారం రెండు ఇసుక లారీలు గుంతల్లో ఇరుక్కుపోవడంతో.. గంటల తరబడి వాహనాలు నిలిచిపోయిన విషయం విధితమే. ఈ ఘటన జరిగిన గంటల వ్యవధిలోనే పత్తిలారీ బోల్తా పడడం గమనార్హం. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు గానీ, స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోవట్లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రాణాలు పోతే తప్పా పట్టించుకోరా అంటూ మండిపడుతున్నారు. కర్నాటక టు బీదర్, జహీంబాద్ పట్టణాలకు బీర్కూరు ప్రాంతం నుంచి రోజు 100 లారీల వరకు 70-80 టన్నుల లోడుతో వెళ్తుంటాయని.. అందువల్లనే ఈ రోడ్డు ధ్వంసమైందని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి.. మరో ప్రమాదం జరగకముందే రోడ్డుకు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

నేడే జిల్లా స్థాయి యువ ఉత్సవ్-2023

నవతెలంగాణ-సంగారెడ్డి

కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రుత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర సంయుక్త ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో నేటి(శుక్రవారం) ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు జిల్లా స్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు జిల్లా యువజన అధికారి రంజిత్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. యువతలో దాగివున్న ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించేందుకు యువ ఉత్సవ్- 2023 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. స్వాతంత్ర భారత అమృత కాలం 100 సంవత్సరాల సందర్భంగా, భారతదేశం 2047 అనే థీమ్‌తో సృజనాత్మక రచన, కవిత్వం చిత్రలేఖనం, మొబైల్ ఫోటోగ్రఫీ, ఉపన్యాసము, సాంస్కృతిక మరియు జానపద కళలు అంశాలపై యువ ఉత్సవ్ కాంపిటీషన్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానం, ధ్రువపత్రాలు అందజేస్తా రన్నారు. యువ ఉత్సవంలో ప్రతిభావంతులకు రాష్ట్ర స్థాయి నుండి జాతీయ స్థాయికి వెళ్లే అవకాశం ఉందన్నారు. ఈ పోటీల్లో 15 నుంచి 29 ఏండ్ల వయసుగల యువకులు, ఔత్సాహికులు తమ వివరాలు నమోదు చేసుకొని పోటీల్లో పాల్గొనాలన్నారు. యువ ఉత్సవ్ పోటీల్లో యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు నెహ్రూ యువ కేంద్ర సంగారెడ్డి సెల్ నంబర్ 9963056730లో సంప్రదించవచ్చని తెలిపారు.

గురుకులాల్లో అధ్యాపకులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలోని గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2023-24 సంవత్సరానికి తాత్కాలికంగా ఉపాధ్యాయ/అధ్యాపకులుగా పనిచేయుటకు అర్హులైన ఇంగ్లీష్ మీడియంలో బోధించగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు టీటీడబ్ల్యూఆర్ఈ సంగారెడ్డి జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ పిఎస్ కళ్యాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ఫారాలను సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల నుండి పొందవచ్చున్నారు. పూరించిన దరఖాస్తుతో అభ్యర్థి విద్యార్హతల జిరాక్స్ ప్రతులను జతచేసి జులై 5వ తేదీ సాయంత్రం 5:00 గంటలలోపు అదే పాఠశాలలో అందజేయలన్నారు. దరఖాస్తుదారులు జులై 7న ఉదయం 9:00 గంటలకు రంగారెడ్డి జిల్లాలోని రాజేంద్రనగర్, మానస హిల్స్, టిటి డబ్ల్యూఆర్ ఐఐటి స్టడీ సెంటర్లో గల రీజినల్ కోఆర్డినేటర్ కార్యాలయంలో డెమో మరియు ఇంటర్వ్యూకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో హాజరు కావాలని సూచించారు. బాలికల విద్యాలయాల్లో మహిళా అభ్యర్థులకు మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. జూనియర్ లెక్చరర్ పోస్టులు 10, పీజీటీలు- 13, టీజీటీలు-10, పిడిలు -2, పిఈటి-1, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్-1 మొత్తం 37పోస్టులు ఖాళీలు ఉన్నాయన్నారు. మరిన్ని వివరాలకు సెల్ నంబర్ 8333925393లో సంప్రదించవచ్చన్నారు. ఆసక్తి అర్హత గల అభ్యర్థులు నిర్ణీత సమయంలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

శివాలయం నిర్మాణ స్థలం కోసం ఎమ్మెల్యేకు విజ్ఞప్తి



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో స్థానికంగా శివాలయ నిర్మాణ స్థలం కోసం గ్రామ నాయకులు గురువారం పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. నూతనంగా నిర్మింప తలచిన శివాలయం నిర్మాణ స్థలం హెచ్‌ఎండిఏకి కేటాయించారని.. ఆ స్థలాన్ని ఆలయ నిర్మాణం కోసమే కేటాయింపులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలంటూ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అలాగే జిన్నారం వాగుని ఆనుకొని ఉన్న స్థలాల్లో తమ పూర్వికుల కాలం నుండి హరిజనుల స్మశానం ఉందని వివరించారు. ఆ స్థలా న్ని హెచ్‌ఎండిఏకు కేటాయింపు జరిపిన స్థలం నుంచి మినహాయింపునిచ్చి హరిజనుల స్మశాన వాటికకు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జిన్నారం ఎంపీటీసీ వెంకటేశం గౌడ్, జిన్నారం మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, జిన్నారం ఉపసర్పంచ్ నీలం సంజీవ, వార్డు సభ్యులు గొర్ల శ్రీనివాస్ యాదవ్ ,శ్రీధర్ గౌడ్, నేతలు నాగులూరి పెంటయ్య, మేదరి శంకరయ్య, దానని సామయ్య, వడ్ల రామ్మూర్తి, లక్ష్మణ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో తొలి ఏకాదశి ప్రత్యేక పూజలు





నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని తంగడపల్లి గ్రామంలో గల శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం శ్రీ గురు గంగాధర మహా స్వామి ఆశ్రమంలో తొలిఏకాదశిని పురస్కరించుకొని ఉదయం కోటి బిల్వేలింగేశ్వర స్వామికి రుద్రాభిషేకం, మహా మంగళహారతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆశ్రమ ప్రాంగణంలో నిత్య పూజ కైకర్యాలకు ఏకబిల్వం, త్రిబిల్వము నానారకాల పుష్పాల మొక్కలు శ్రీ షత్‌స్థల బ్రహ్మ శివయోగి శివాచార్య మహా స్వాముల చేతుల మీదుగా నాటారు. ఈ కార్యక్రమంలో వేద పాఠశాల నిర్వాహకులు మడుపతి మహేష్ స్వామి, అర్చకులు విజయ స్వామి కేదార్నాథ్ స్వామి వేద పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

గుమ్మడిదల : తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకొని గుమ్మడిదల గ్రామంలోని కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వంశపార్య ధర్మకర్తలు అర్చకులు నరసింహచారి, రంగన్న ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు లక్ష తులసి పుష్పార్చన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్ర మంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు పడమటి లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి చిమ్మల దేవేందర్ రెడ్డి, కార్యదర్శి పోచుగారి శ్రీనివాస్ రెడ్డి, సాంస్కృత కార్యదర్శి రామిరెడ్డి, గ్రామ పెద్దలు యాడవరం లక్ష్మారెడ్డి, బాలకృష్ణారెడ్డి పడమటి మల్లారెడ్డి, పుట్ట సత్తయ్య, మంద పవన్, పోతారం రాములు, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మెదక్
శుక్రవారం 30 జూన్ 2023



మలిదశ ఉద్యమంలో సాయిచంద్ పాత్ర కీలకం

- ఆయన మరణం బీఆర్ఎస్‌కు తీరని లోటు
- ఆత్మకమిటీ డైరెక్టర్ తుక్కాపూర్ అంజనేయులు



నవతెలంగాణ-కొల్చారం : నాటి మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రముఖ గాయకుడు, బీఆర్ఎస్ నాయుడు, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ హఠాత్మరణం చెందడం బాధాకరమని ఆత్మకమిటి డైరెక్టర్ తుక్కాపూర్ అంజనేయులు అన్నారు. గురువారం సాయిచంద్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ 'నవతెలంగాణ' తో ఆయన మాట్లాడారు. సాయిచంద్ మరణంతో తెలంగాణ సమాజం ఒక గొప్ప గాయకున్ని, కళాకారున్ని కోల్పోయిందన్నారు. తెలంగాణ ఉద్యమ పాటలతో పాటు రాష్ట్ర సాధనలో ప్రజలను చైతన్యం చేస్తూ క్రియాశీలక పాత్ర పోషించిన సాయిచంద్‌ను ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరన్నారు. 2014లో టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ పథకాలను సాయిచంద్ తన పాటతో ప్రజల్లోకి తీసుకు పోయారని గుర్తు చేశారు. ఆయన చేసిన సేవలను సీఎం కేసీఆర్ గుర్తించి సముచిత స్థానం కల్పించిన విషయం తెలిసిందేనన్నారు. అయితే గురువారం తన ఫామ్ హౌస్‌కు కుటుంబ సభ్యులతో వచ్చిన సాయి చంద్ అర్ధరాత్రి గుండెపోటుతో హఠాత్మరణం పొందడం యావత్తు తెలంగాణ సమాజాన్ని కలచివేసిందన్నారు. .

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-పాపన్నపేట : ట్రాక్టర్‌పై నుంచి కింద పడి తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని ఎల్లాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ విజయకుమార్ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చాకాలి బాలయ్య (62) గ్రామ పంచాయతీ కార్మికుడిగా పని చేస్తున్నాడు. బుధవారం విధుల్లో భాగంగా సాయంత్రం సమయంలో చెత్తను పారబోయడానికి ట్రాక్టర్‌పై డ్రైవర్, మరో పారిశుద్ధ్య కార్మికుడితో కలిసి వెళ్లాడు. చెత్త ఖాళీ చేసి తిరిగి వస్తుండగా గుంతలో కుదుపులకు ట్రాక్టర్ పై నుంచి కింద పడ్డాడు. దీంతో ట్రాక్టర్, ట్రాలీకి మధ్య ఉన్న రాడ్డు పై పడడంతో తల, శరీరానికి గాయాలయ్యాయి. తోటి వారు వెంటనే కుటుంబీకులకు సమాచారం అందించారు. వారు వెంటనే అక్కడికి చేరుకుని చికిత్స నిమిత్తం బాలయ్యను ప్రైవేటు వాహనంలో మెదక్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం హైద్రాబాదు తరలిస్తుండగా మార్గ మధ్యలో అర్ధరాత్రి దాటిన తరువాత మృతి చెందాడు. మృతుడి అల్లుడు కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విజయకుమార్ తెలిపారు.

రామాలయంలో ఎమ్మెల్సీ ప్రత్యేక పూజలు





నవతెలంగాణ-మెదక్ టౌన్

తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మెదక్ పట్టణంలోని రామాలయంలో సీతారామచంద్రస్వామిని ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు భాష్యం మధుసూదనాచార్యులు శేరి దంపతుల చేత రాములవారికి ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్సీ శేరి దంపతులకు స్థానిక కౌన్సిలర్ దుర్గాప్రసాద్, ఆలయ కమిటీ అధ్యక్షుడు బండ నరేందర్ తదితరులు స్వాగతం పలికారు. పూజ కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్సీ శేరిని ఆలయ కమిటీ నాయకులు బండ నరేందర్ తదితరులు శాలువాతో సన్మానించారు. తర్వాత దేవస్థాన ఆవరణలో ఉన్న చిదంబర స్వామి ఆలయాన్ని కూడా ఎమ్మెల్సీ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థాన ఆవరణలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి ఎమ్మెల్సీకి ఆలయ కమిటీ నాయకులు వివరించారు. రామాలయానికి నూతనంగా నిర్మిస్తున్న ద్వారానికి సంబంధించిన పనులను ఎమ్మెల్సీ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థ దుర్గాప్రసాద్, ఆలయ కమిటీ అధ్యక్షులు బండ నరేందర్, ఆలయ కమిటీ నాయకులు నగరం మల్లేశం, నందిని శ్రీనివాస్, రాము, సర్పంచులు మహిపాల్ రెడ్డి, శ్రీను నాయక్, మాజీ వైస్ ఎంపీపీ గోపాల రావు, మాజీ సర్పంచ్ గంగాపురం సిద్ధిరాములు, కృష్ణశాస్త్రి, శుక్లా తదితరులు ఉన్నారు.

ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

రుక్మిణి పాండురంగ స్వామిని దర్శించుకున్న ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-మర్కుక్

అపర పండరీపురంగా భాసిల్లుతున్న సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని బావానందాపూర్‌లో గల పాండురంగ ఆశ్రమంలో గురువారం తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా 92వ ఆషాడి త్రిరాత్రోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలి ఏకాదశి మహోత్సవం, విశేషమహపూజ, అఖండ నామ సంకీర్తన, సంగీత-సాహిత్య-నృత్య-ప్రవచన-హరికథ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మర్కుక్ జెడ్పీటిసి మంగమ్మ రామచంద్రంలు హాజరై రుక్మిణి పాండురంగ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆశ్రమ నిర్వాహకులు ఆశ్రమ భక్త బృందం తదితరులున్నారు.

అంగడి భూమిని కబ్జా చేసిన ఘనుడు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

బంధు పథకంలో డబ్బుల వసూళ్లు అబద్ధమా
కాంగ్రెస్ నాయకులు వల్లాద్రి అంజిరెడ్డి




నవ తెలంగాణ-కొమురవెల్లి

చేర్యాల పశువుల అంగడి భూమిని కబ్జా చేసిన ఘనుడు స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అని ఎమ్మెల్యే స్థానికేతరుడు కావడం వల్లే ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్నాడని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వల్లాద్రి అంజిరెడ్డి ఆరోపించారు. కొమురవెల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీలోకి రాకముందు మీ బతుకులు ఎట్లుండెనో మండల ప్రజలకు తెలుసని, దళిత బంధు లబ్దిదారుల నుంచి డబ్బులు వసూలు చేసిన ఘనత మీకే దక్కుతుందని ఎద్దేవా చేశారు. డబ్బులు ఇచ్చి పదవులు కొనుక్కునే చరిత్ర మీదే అన్నారు. కబ్జా చేసిన అంగడి భూమిని ఎమ్మెల్యే కూతురే స్వయంగా తండ్రి తప్పు చేశాడని, దాన్ని తిరిగి మునిసిపాలిటీకి రాసిస్తున్నట్టు, తిరిగి పశువుల అంగడి కొనసాగించాలని ప్రెస్‌మీట్ పెట్టి మరి చెప్పిన సంగతి గుర్తుంచుకోవాలని హితవు పలికారు. బచ్చనపేట రిటైర్డ్ ఎంపీడీవో హత్య ఉదంతంలో బిఆర్ఎస్ నాయకుల హస్తం ఉందని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర పీసీసీ సభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడికి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు చిల్లర మాటలు మాట్లాడుకుంటూ రాజకీయ పబ్బం గడపాలని చూస్తున్నారని ఇంకోసారి ప్రతాప్ రెడ్డి మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జంగని రవి, కేశిరెడ్డి మల్లారెడ్డి, మల్లం శేఖర్, పోతుగంటి రవి, మేడి కుంట శ్రీనివాస్, గొల్లపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

కేంద్ర పథకాలను తెలంగాణ ప్రభుత్వం పక్కదారి పట్టిస్తుంది

కేంద్ర పశుసంవర్ధక శాఖ మంత్రి పురుషోత్తం రూపాల



నవ తెలంగాణ-సిద్ది పేట

కేంద్ర పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టిస్తుందని కేంద్ర పశుసంవర్ధక శాఖ మంత్రి పురుషోత్తం రూపాల ఆరోపించారు. మహాజన్ సంపర్క్ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా గురువారం కేంద్ర మంత్రి సిద్దిపేటలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్ రెడ్డితో కలిసి పర్యటించారు. మోడీ 9 సంవత్సరాల విజయాలను వివరిస్తూ పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు రామచంద్రరావు రమాదేవిలకు బుక్‌లెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం ఎంతగానో సహకరిస్తుందన్నారు. తెలంగాణ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ నిధులు కూడా మంజూరు చేస్తుందన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త కూర పండరి, సిద్ది పేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డిల ఇంటికి వెళ్లి మోడీ పాలన విజయాలు వివరించారు. శివాజీ నగర్‌లోని హనుమాన్ గుడి ప్రాంతంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. స్థానిక విఏఆర్ గార్డెన్లో సిద్ది పేట అసెంబ్లీ నియోజకవర్గం నాయకులు కార్యకర్తలతో కలిసి లంచ్ బాక్స్ బైటక్ కార్యక్రమంలో పాల్గొన్నారు. బీజేపీ నాయకుడు చెంది సత్యనారాయణ అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకొని ఆయనను పరామర్శించారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ విజయం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పత్రి శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఇంఛార్జి అంజన్ కుమార్, సిరిసిల్ల జిల్లా ఇంఛార్జి మోహన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విద్యాసాగర్, రామచంద్రారెడ్డి, రాంచందర్ రావు, ఉపేందర్ రావు, మల్లేశం, వెంకటేశం, శ్రీనివాస్, శంకర్, వేణుగోపాల్, అరుణ రెడ్డి, సుగుణ, శివకుమార్, యాదస్ రావు తదితరులు పాల్గొన్నారు.

పిట్స్‌తో రైతు మృతి

ప్రభుత్వం ఆదుకోవాలని వినతి



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

ఫిట్స్ వచ్చి రైతు మృతి చెందిన ఘటన దుబ్బాక మండల పరిధిలోని పద్మనాభునిపల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు,కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం మండల రాజు(43) అనిత దంపతులు వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఒక కుమార్తె, కొడుకు ఉండగా ఇటీవల కూతురు వివాహం చేశాడు. సోమవారం ఫిట్స్ వచ్చి వారి ఇంటి సమీపంలో రోడ్డుపై పడిపోగా తలకు తీవ్ర గాయమైంది. కుటుంబీకులు వెంటనే అప్రమత్తమై సిద్దిపేట ఆస్పత్రికి తరలించగా అక్కడి వైద్యులు గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్లాలని సూచించారు. వెంటనే గాంధీ ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కాగా హైద్రాబాద్ గాంధీ ఆస్పత్రి నుంచి గురువారం మృతదేహన్ని కుటుంబీకులు ఇంటికి తీసుకువచ్చి దహన సంస్కారాలు నిర్వహించారు. రైతు రాజు మృతితో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకోగా కుటుంబీకులు, బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు. మరో వైపు రైతు రాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

చెరువును తలపిస్తున్న రోడ్డు

- బీటీ రోడ్డు వేసేది ఎప్పుడు?



నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్ల కోసం ప్రత్యేక నిధులను కేటాయిస్తూ రోడ్లు వేయిస్తున్నప్పటికీ, నిజాంపేట నుంచి నస్కల్ వెళ్లే రహదారి పూర్తిగా గుంతలు పడి, నీరు నిండి చెరువులను తలపిస్తుంది. గుంతలు పడిన రోడ్డుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పంజా మహేందర్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నస్కల్ చల్మెడ, రాంపూర్ నందగోకుల్ రోడ్డుకు రూ.12 కోట్లు మంజూరు చేసినప్పటికీ అధికారులు కాంట్రాక్టర్లు పనులు మొదలు పెట్టకపోవడమేమిటని ప్రశ్నించారు. మూడు సంవత్సరాల నుంచి రోడ్డు వేయాలని ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డికి మండల ప్రజలు మొరపెట్టుకున్నప్పటికీ నేటికీ పనులు మొదలు పెట్టకపోవడం బాధాకరమైన విషయమన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర కూడా చేయడం జరిగిందని అయినప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. బీటీ రోడ్డు పనులు మొదలు పెట్టని యెడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, కన్నాపురం బాగులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సాయిచంద్ మరణం తెలంగాణకు తీరని లోటు



నవతెలంగాణ-మెదక్ టౌన్

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, ప్రముఖ గాయకుడు సాయి చంద్ మృతికి సంతాపంగా మెదక్ పట్టణ బీఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు. గురువారం మెదక్ జిల్లా కేంద్రంలో రాందాస్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు యం.గంగాధర్ మాట్లాడుతూ సాయిచంద్ మరణంతో తెలంగాణ సమాజం ఒక గొప్ప గాయకున్ని, కళాకారున్ని కోల్పోయిందన్నారు. చిన్నతనంలోనే అద్భుతమైన ప్రతిభను సొంతం చేసుకున్నారన్నారు. మరింత ఉన్నతస్థాయికి ఎదిగే దశలో అకాల మరణం ఎంతో బాధాకరమన్నారు. సాయి చంద్ స్వరం నిత్యం మనసులో నిలిచి ఉంటుందన్నారు. నిప్పుల ప్రవాహం నింగినంటేలా నిలిచి ఎగసిన గానం సాయిచంద్‌ది అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, వైస్ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, కౌన్సిలర్స్ వంజరి జయరాజు, గొదల సాయిరాం, సమియొద్దీన్, కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ ఉమర్, గూడూరి అరవింద్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, నాయకులు శివరామ్, జుబేర్, కొండ శ్రీను, గట్టేష్, నగేష్, కసాపురం కిరణ్ చాన్, ప్రవీణ్ గౌడ్, ప్రసాద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-నిజాంపేట

తెలంగాణ గిడ్డంగుల సంస్థ చైర్మన్, ప్రజా గాయకుడు సాయిచంద్ అకాల మరణం పట్ల చింతిస్తూ నిజాంపేట మండల కేంద్రంలో గురువారం మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కోమ్మట బాబు ఆధ్వర్యంలో సాయి చందు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సాయిచంద్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరుమల గౌడ్, బీఆర్ఎస్ నాయకులు సిద్ధ రాంరెడ్డి, గర్గుల సుధాకర్, గెరిగంటి బాబు, జాల శ్రీకాంత్, ఎల్లం, రాజు, గ్రామస్తులు పంజా మహేందర్, సబ్బని మహేష్, శ్రీనివాస్, బూరుగుపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చిలిపిచేడ్



ప్రముఖ గాయకుడు, గిడ్డంగుల శాఖ చైర్మన్ సాయి చంద్ మరణం తెలంగాణకు తీరనిలోటని చిలిపిచేడ్ మండల వైస్ ఎంపీపీ విశ్వంబర స్వామి అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన నోట మాట పాట ఉద్యమానికి ఊపిరి పోసిందన్నారు. తెలంగాణలో టీఆర్ఎస్ పార్టీ గులాబీ వనం వికసించడంలో ఆయన పాత్ర కీలకమని కొనియాడారు. ఆయన మరణం యావత్ తెలంగాణకు తీరనిలోటన్నారు ఆయన పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్



తెలంగాణ ఉద్యమకారుడు, ప్రముఖ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయి చంద్ గుండెపోటుతో అకాల మరణం చెందడం పట్ల సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి గురువారం సంతాపం ప్రకటించారు. తెలంగాణ ఉద్యమంలో సాయిచంద్ తన గానంతో కీలక పాత్ర పోషించారని, ఆయన మరణం తెలంగాణకు తీరని లోటని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. తెలంగాణ పోరాటంలో ఎక్కడ ఏ బహిరంగ సభ జరిగినా ఉద్యమ ఆకాంక్షలను తన గాత్రంతో ప్రజలకు చేరవేయడానికి సాయిచంద్ కృషి చేశారని ఎమ్మెల్సీ కొనియాడారు. సాయిచంద్ ఇంత చిన్న వయసులో గుండెపోటుతో అకాల మరణం చెందడం తన మనసును కలచివేసిందని ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి వాపోయారు. సాయిచంద్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్సీ తెలిపారు. సాయిచంద్ కుటుంబసభ్యులకు మనోధైర్యం కలగాలని భగవంతున్ని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్సీ తెలిపారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్









నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లోని ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద కాకుండా వర్షం కారణంగా మసీదుల్లో బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఇమామ్ జనాబ్ అన్వర్ సాబ్ మాట్లాడుతూ దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ పండుగ చేసుకుంటామన్నారు. ముఖ్యంగా భక్తి భావానికి, విశ్వాసానికి, కరుణ, ఐక్యతకు సంకేతమన్నారు. ఈ పండుగ సందర్భంగా మూడు రోజుల పాటు ఖుర్బానీ ఇవ్వడం, ఖుర్బానీ ఇచ్చిన మాంసాన్ని మూడు భాగాలుగా చేసి, ఒక భాగాన్ని బంధువులకు, స్నేహితులకు, రెండవ భాగాన్ని పేదల కోసం ఇవ్వడం, మూడవ భాగం కుటుంబం కోసం ఉంచుకోవడం జరుగుతుందని తెలిపారు. అల్లా ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు యండి అగ్గర్, అబ్దుల్ రబ్, మహమూద్, ఎండి బాబు మియా, ఎక్స్ కోఆప్షన్ అబ్దుల్, అజీజ్, ఈక్బాల్, తల్హా ఎండి షాదుల్ , ఇబ్రహీం, గౌస్ పాషా, నూర్ భాషా అధ్యక్షుడు అబ్దుల్ బాషా, నాయబ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొల్చారం

త్యాగానికి ప్రతీక బక్రీద్ పండగని కొల్చారం మసీద్ ఇమామ్ మహమ్మద్ ఈసాక్, మత పెద్దలు సాధక్ అలీ, ఖదీర్‌లు అన్నారు. గురువారం మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలోని ప్రసిద్ధ జామా మసీద్‌తో పాటు రంగంపేటలో బక్రీద్ పండగను పురస్కరించుకుని ముస్లిం సోదరులు సామూహిక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ఇమామ్ మహమ్మద్ ఈసాక్ సామూహిక ప్రార్థనల అనంతరం పండగ ప్రాముఖ్యతను వివరిస్తూ శాంతి సందేశాన్నిచ్చారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. గ్రామంలోని దర్గాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అలాగే ముఖ్య ఘట్టం అయినటువంటి ఖుర్బానీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు సమీర్, సైకిల్ బాబా, సాహెల్, సయ్యద్ అక్రమ్, షరీఫ్, వార్డు సభ్యులు మహమ్మద్, మున్వర్ అలీ, మున్ను, ఆయుబ్, ఖాలీమ్, అర్షద్, మొజాన్ షరీఫ్, సాజిద్, ఖరీమ్, నజీర్, మసూద్, హైమద్, రహీమ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-టేక్మాల్

త్యాగానికి ప్రత్యేకంగా నిర్వహించుకునే పండుగని బక్రీద్ పండగ అని, మాజీ జిల్లా అవార్డ్స్ బోర్డ్ అధ్యక్షులు ఎంఏ సలీం అన్నారు. గురువారం టేక్మాల్ మండల కేంద్రంలో బక్రీద్ పండగ వేడుకలు ముస్లింలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ముస్లీం మైనారిటీ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి యంఏ సలీం మాట్లాడుతూ ముస్లిం సోదరులకు ప్రజాప్రతినిధులకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. భక్తికి, త్యాగానికి, సహనానికి, ప్రతీక, బక్రీద్ పండుగ దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లింలు బక్రీద్ పండుగను నిర్వహించుకుంటారు. ఉదయమే కొత్త బట్టలు ధరించి స్థానిక ఈద్గాల వద్ద అల్లాహు ఆశీస్సులు తీసుకోవడానికి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తారు. అనంతరం నిరుపేదలకు దానధర్మాలు చేయడం బక్రీద్ పండుగ విశిష్టత పేదల పట్ల జాలి దయ కలిగి ఉండడమే బక్రీద్ ఇచ్చే సందేశం అని ముస్లిం మైనార్టీలు తెలిపారు. పెద్ద ఎత్తున ముస్లిం మైనార్టీ సోదరులు చేరుకొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. మృతి చెందిన తమ పెద్దలను స్మరించుకుంటూ బక్రీద్ పండగ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లీం మైనారిటీ పెద్దలు యువకులు చిన్నారులు మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-వెల్దుర్తి

మండల వ్యాప్తంగా బక్రీద్ పండుగ వేడుకలను ముస్లింలు గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉమ్మడి మాసాయిపేట వెల్దుర్తి మండలాల్లో ఉన్న ముస్లింలు ఇండ్లలో బక్రీద్ పండుగ శుభ సందర్భంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో గడిపారు. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ప్రార్ధన అనంతరం ఆలింగనం చేసుకున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా సయ్యద్ కమల్ వద్ద మత గురువు కురాన్‌కు సంబంధించిన వాక్యాలను బోధించారు. కోపతాపాలు మాని సాటి మనిషికి సహాయపడాలని సదుద్దేశం ప్రతి మానవుడు కలిగి ఉండాలని కోరుకుంటున్నామన్నారు. బక్రీద్ పండుగ శుభ సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి వేడుకలు







నవతెలంగాణ-సంగారెడ్డి

తొలి ఏకాదశి పురస్కరించుకొని సంగారెడ్డి పట్టణ ప్రజలు వివిధ ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలి ఏకాదశి సందర్భంగా ఆలయాలు గురువారం భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఆషాడమాసంలో వచ్చే తొలిఏకాదశి అత్యంత ప్రాధాన్యతకు చోటు చేసుకోవడంతో ప్రత్యేక వంటలు చేసి నైవేద్యాలను సమర్పించారు. ఉపవాసదీక్షలను చేపట్టి ఆలయాల్లో అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

ఆషాడ మాసం తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉమ్మడి మాసాయిపేట వెల్దుర్తి మండలాల్లో పలు దేవాలయాల్లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలో విఠలేశ్వర దేవాలయంలో హస్తాల్ పూర్ గ్రామ శివారులో గల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంతో పాటు వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలి ఏకాదశి ప్రత్యేక చొరవ చూపి పిండివంటలు గారెలు బూరెలు తయారుచేసి ఇంటింటా సందడిగా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఇంటిల్లి పాదులు సుఖ సంతోషాలతో గడిపారు. సంవత్సరం పొడుగునా వచ్చే ఏకాదశిలల్లో తొలి ఏకాదశిగా అయిన ఆషాడ శుక్ల ఏకాదశి విశిష్టమైనది. శ్రీమహావిష్ణు యోగ నిద్రలోకి వెళ్లి నాలుగు నెలల తర్వాత అంటే కార్తిక శుద్ధ ఏకాదశినాడు మేల్కొంటారు. మరుసటి రోజే క్షీరాబ్ది ద్వాదశి నిర్వహించుకుంటారన్నారు. ఈ యోగ నిదుర అనేది భూమిపై రాత్రి సమయం పెరుగుతుందని చెప్పే సూచనగా భావించాలి. ఈ రోజు వరకు ఉత్తర దిక్కుకు ప్రయాణించిన సూర్యుడు నేటి నుండి దక్షిణ దిక్కు ప్రయాణిస్తాడని ప్రకృతి పరంగా వాతావరణంలో పలు మార్పులు సంభవిస్తాయని, ఈ మార్పులతో మానవ శరీరంలో పెరిగిపోయే రోగాలను ఎదురుకోవడానికి శరీరాన్ని సన్నద్ధ చేయడానికి కఠిన ఉపవాసాలు ఆచారాలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అంటారు.

గ్రూప్ 4 పరీక్షకు ప్రత్యేక బస్సులు


మెదక్ డిపో మేనేజర్ రవిచందర్

నవ తెలంగాణ-మెదక్ టౌన్

గ్రూప్ 4 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజర్ రవిచందర్ తెలిపారు. సిద్ది పేట్, నర్సాపూర్, జోగిపేట్, సంగారెడ్డి, పటాన్‌చెరు వెళ్లే అభ్యర్థులకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు, ఈ సౌకర్యాన్ని అభ్యర్థులు వినియోగించుకోవాలని కోరారు. పటాన్ చెరుకు 3, నరసాపూర్ - జేబీఎస్ 3, సిద్ది పేట 2, చేగుంట 1, తూప్రాన్ 2, స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు ఒకటి చొప్పున బస్సులు నడపనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పరీక్ష రాసే అభ్యర్థులు వినియోగించుకోవాలని రవిచందర్ కోరారు.

బగలాముఖీ శక్తిపీఠంకు రూ.30 లక్షల విరాళం ప్రకటించిన రాజేందర్ రెడ్డి

- తొలి విడతగా రూ.5 లక్షల విరాళం



నవతెలంగాణ-నర్సాపూర్

అత్యంత శక్తిపీఠాలలో ఒకటైన శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిపీఠం అభివృద్ధికి ఇండియా బార్ కౌన్సిల్ మాజీ సభ్యులు, గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ చైర్మన్‌గా రెండు సార్లు పదవి బాధ్యతలు చేపట్టిన సీనియర్ న్యాయవాది ఎం.రాజేందర్ రెడ్డి రూ.30 లక్షల విరాళాన్ని ప్రకటించారు. హైకోర్టు న్యాయవాది, బగలాముఖీ ట్రస్ట్ సభ్యులు జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్‌తో కలిసి మొదటి విడతగా రూ.5 లక్షలను ట్రస్ట్ చైర్మన్, అమ్మవారి ఉపాసకులు వెంకటేశ్వర శర్మకు అందజేశారు. గతంలో బగలాముఖీ అమ్మవారి వీడియో చూసి తన మనసులో అనుకున్న కోరిక సిద్ధించడంతో, అమ్మవారి అనుగ్రహంతో ఫలించిన కోరికతో బగలాముఖీ అమ్మవారిని రాజేందర్‌రెడ్డి విరాళాన్ని ప్రకటించారు. ఎన్నో రోజుల నుంచి తన మనసులో అనుకున్న కోరికను నెరవేరేందుకు ఉన్న ప్రతిభంధకాలను తొలగించిన బగలాముఖీ అమ్మవారి దర్శన భాగ్యం కోసం ఎంత సేవ చేసిన తక్కువనేనని, అమ్మవారి శక్తిపీఠంనకు తనవంతు పూర్తి సహకారం తప్పకుండ అందిస్తానని రాజేందర్ రెడ్డి తెలిపారు. తాను ప్రకటించిన విరాళంలో మిగతా రూ.25 లక్షల రూపాయలను త్వరలోనే బగలాముఖీ ట్రస్ట్‌కు అందజేస్తానని సీనియర్ న్యాయవాది రాజేందర్ రెడ్డి అన్నారు. విరాళం అందించిన రాజేందర్ రెడ్డికి, అతని కుటుంబసభ్యులకు అమ్మవారి చల్లని దీవెనలు ప్రతి నిత్యం ఉండాలని కోరుకుంటున్నట్లు ట్రస్ట్ చైర్మన్ శాస్త్రుల వెంకటేశ్వర శర్మ, ట్రస్ట్ సభ్యులు, హైకోర్టు న్యాయవాది శివకుమార్ గౌడ్ అన్నారు. రాజేందర్ రెడ్డికి బగలాముఖీ ట్రస్ట్ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

నూతన ఉత్తేజంతో పల్లె పాట చిత్రీకరణ



నవతెలంగాణ జగదేవపూర్

లక్ష్మీ గణపతి పతాకంపై నిర్మిస్తున్న పల్లె జన పదం.. నా ముద్దుల మేన బావ పాట చిత్రీకరణ గురువారం మండల కేంద్రంలో దర్శక నిర్మాత బీ ఆర్ పి కొబ్బరికాయ కొట్టి షుటింగ్ ప్రారంభించారు. మండలంలో దౌలపూర్, ధర్మారం పరిసర ప్రాంతాల్లో చిత్రీకరిస్తున్నారు. అనంతరం జగిత్యాల జిల్లాలో కొన్ని షాట్స్ తీసి పూర్తి చేస్తామని దర్శక నిర్మాత బి ఆర్ పి తెలిపారు. ఈ జానపదం అతి త్వరలో ఎల్ జీ మ్యూజిక్ ఛానెల్ లో రిలీజ్ అవుతుందన్నారు. నటీనటులుగా ప్రభష, ప్రవీణ్ చింటూ, పావన శ్రీ, అక్షయా, దర్శిని, మౌనిక, స్వాతి, హాసిని, కెమెరా సృజన్ కుమార్, సహాయకులు వినీత్, చందు, మారుతి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 4



సిద్దిపేట

శుక్రవారం 30 జూన్ 2023

గ్రూప్ 4 ఎగ్జామ్‌కు ప్రత్యేక బస్సులు

- ఆర్టీసీ డిఎం వెంకటేశ్వర్లు



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

గ్రూప్ 4 ఎగ్జామ్ రాసే అభ్యర్థుల కోసం హుస్నాబాద్ డిపో నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ సిహెచ్ వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. హుస్నాబాద్ లో జులై 1న గ్రూప్ 4 ఎగ్జామ్ రాసేందుకు వచ్చే 2154 అభ్యర్థుల కోసం రెగ్యులర్ బస్సులతో పాటు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామన్నారు. ఉదయం నుండి కరీంనగర్ హుస్నాబాద్ కు 4 ప్రత్యేక బస్సులు, హుజురాబాద్ టు హుస్నాబాద్ కు 2 ప్రత్యేక బస్సులు, జనగాం నుండి హుస్నాబాద్ కు బస్సులు నడుస్తాయన్నారు.గ్రూప్ 4 అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, ఎగ్జామ్ నందు సత్ఫలితాలు పొందాలని కోరారు

రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోతున్న వారికి న్యాయం చేయాలి



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలం పరిధిలోని వట్టిపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు వెడల్పులో భాగంగా ఇండ్లు కోల్పోతున్న వారికి ఇండ్లు కేటాయించాలని, వారికి న్యాయం చేయాలని మెదక్ డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి కోరారు. ఈ మేరకు ములుగు డివిజన్ ఆత్మకమిటి ఛైర్మన్ గుండ రంగారెడ్డిని గురువారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. చాలా సంవత్సరాలుగా గ్రామం మధ్యలో నుంచి రోడ్డు ఉండడం వల్ల గ్రామస్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రోడ్డు అభివృద్ధి కి సహకరిస్తామని తెలిపారు. కాని అభివృద్ధిలో ఇండ్లు కోల్పోయిన వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అందించి వారి కుటుంబాలకు సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు యశ్వంత్ రెడ్డి, శివ్వారెడ్డి, విజయకుమార్, మోహనరెడ్డి , మాచర్ల రాంచంద్రం, సత్యనారాయణ, కొలిపాక రాములు, సత్తయ్య, తలారి సత్యనారాయణ, సల్లూరి కనకయ్య, మాచర్ల ఎల్లయ్య , కోరారు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన ఎర్రబెల్లి, కన్నారం గ్రామస్తులు



నవతెలంగాణ -హుస్నాబాద్ రూరల్

హన్మకొండ జిల్లా వేలేరు మండలంలో ఉన్న కన్నారం గ్రామాన్ని సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలానికి, ఎర్రబెల్లి గ్రామాన్ని హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలానికి కలిసేలా కృషి చేసిన ఎమ్మెల్యే సతీష్ కుమార్‌ను గురువారం హుస్నాబాద్ ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే సతీష్ కుమార్‌కు పుష్ప గుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు



నవతెలంగాణ-సిద్దిపేట

తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా పట్టణంలోని పలు దేవాలయాలలో భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి దర్శనం చేసుకున్నారు. స్థానిక షిరిడి సాయిబాబా దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ షిరిడి సాయిబాబా సేవా సంస్థ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో గురువారం, తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా దేవాలయాల కమిటీ సభ్యులు, శ్రీ షిరిడి సాయిబాబా సేవా సంస్థ ట్రస్ట్ చైర్మన్ కొండ కృష్ణమూర్తి, అధ్యక్షులు గందె శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గాడి పల్లి తిరుపతిరెడ్డి, కార్యదర్శి తడకమడ్ల నరసయ్య, సంయుక్త కార్యదర్శి వడితల ప్రభాకర్ రావు, కోశాధికారి నల్ల శివానందం, ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో సర్టిఫికెట్ల పరిశీలన



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం రాజగోపాల్ పేట పాలిటెక్నిక్ కళాశాలలో ఇంజినీరింగ్ ప్రవేశం కోసం గురువారం సర్టిఫికెట్లను పరిశీలించినట్లు రాజగోపాల్ పేట ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్ సూర్యనారాయణ తెలిపారు. రెండో రోజు 238 మంది హాజరని, జులై 3 వరకు సర్టిఫికెట్‌ల పరిశీలన కొనసాగుతోందన్నారు. కౌన్సెలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులు కళాశాలలో చేరేందుకు ముందుగా ఆప్షన్లు పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సారంగపాణి, నితిన్ పవార్, సంధ్యారాణి, శ్రీనివాస్, విజయ్ కుమార్, కవిత, వైదేయి, రాజమౌళి, జ్యోతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు శుభాకాంక్షలు



నవతెలంగాణ-గజ్వేల్

గురువారం బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి గజ్వేల్ పట్టణంలో మదీనా మసీదులో ముస్లిం సోదరులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం మైనార్టీల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందన్నారు. సీఎం కేసిఆర్ మైనార్టీలకు పెద్దపీట వేస్తున్నారన్నారు.

ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన నర్సారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

గురువారం బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు మదీనా మజీద్ వద్ద సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మైనార్టీ సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీలకు పెద్దపీట వేసిందని ఆయన గుర్తు చేశారు. సిద్దిపేట జిల్లా మహిళా యువజన అధ్యక్షురాలు అంక్ష రెడ్డి, నాయకులు నాయిని యాదగిరి, నక్క రాములు, మల్లారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

నవతెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట, దుబ్బాక పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు బస్సు రవాణాకు సంబంధించిన సమస్యలు, సూచనలు, సలహాలు ఇవ్వడానికి నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నామని బస్సు డిపో మేనేజర్ సుఖేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నామని, 9959226271 నెంబర్ కు ఫోన్ చేసి వివరాలు తెలియజేయాలని కోరారు.

పాండురంగ ఆశ్రమంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-గజ్వేల్

మర్కుక్ మండలం భావానంద ఆశ్రమంలో కొనసాగుతున్న ఆషాడి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. గురువారం రుక్మిణి పాండురంగ స్వామిని పి ఆర్ టి యు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు శశిధర శర్మ దర్శించుకున్నారు. రుక్మిణి పాండురంగస్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామానికి చెందిన నందన బోయిన కలవ్వ క్యాన్సర్ వ్యాధితో ఇటీవల మృతి చెందడంతో మృతురాలి కుటుంబాన్ని, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్, పరామర్శించి, ఐదువేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రబచ్చుల ఉమేష్, జెగ్గం నర్సిములు, పందిళ్ళ శ్రీనివాస్, గుంటుపల్లి ఆంజనేయులు, గుంటుపల్లి కరుణాకర్, పెర్కా కనుకయ్య, బాలరాజు, పెర్కా రాజు, చల్ల నవీన్ రెడ్డి, నందరబోయిన, మాయోజు శ్రీనివాస్, నందనబోయిన గణేష్, చొప్పరి బాబు, నందనబోయిన పుష్ప, బాలమణి, గుంటిపల్లి కలమ్మ,తుంగ సుశీల, ఎర్రబచ్చుల కనుకమ్మ, పెర్కా రాజు, ఉదయ్ కుమార్, పచ్చిమడ్ల సాయి కిరణ్, చింతల వేణు, గుండె రాజు, గుండె అజయ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

సాయిచంద్ మరణం తీరనిలోటు













నవతెలంగాణ-తొగుట

తెలంగాణ కళామతల్లి ముద్దుబిడ్డ, గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయి చందు అకాల మరణం చాలా బాధాకరమని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.గురువా రం హైదరాబాద్ లోని గుర్రంగూడలో సాయి చందు పార్థీవ దేహాన్ని దర్శించి నివాళి అర్పించారు.గొప్ప గొప్ప వ్యక్తులు కొన్ని ఏళ్లలోనే ప్రజలతో ఆత్మీయ అనుబంధం ఏర్పాటు చేసుకొని తిరిగిరాని లోకాలకు వెళ్లి విషాదం నింపి వెళుతున్నారని పేర్కొ న్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో, నేడు తెలంగాణ అభివృద్ధిలో అంతరంగం నుండి సాయి చందు మాట్లాడినట్లు, పాట పాడినట్లు,భవిష్యత్ లో ఎవరూ పాడ లేరు,పాడ బోరు,మాట్లాడలేరని అభిప్రాయం వ్యక్తం చేశారు.తెలంగాణ చరిత్ర లో సాయిచందు కు పేరు శాశ్వతంగా నిలిచిపోతుంద న్నారు.సాయి చందు మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటన్నారు.

నవ తెలంగాణ - సిద్దిపేట

తెలంగాణ ఉద్యమ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయి చంద్ మరణం తమను తీవ్రంగా కలచి వేసిందని సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సంపత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమంలో సాయి చంద్ తన ఆటపాటతో ఉద్యమానికి ఊపిరి పోసాడని గుర్తు చేశారు. ఎంతోమంది ఉద్యమకారులు సాయిచంద్ పాటలకు ఆకర్షితులై ఉద్యమంలో పనిచేశారన్నారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో సాయి చంద్ చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాల మౌనం పాటించి, ఆయన ఆత్మ శాంతించాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు సాయిచంద్ తో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని కన్నీటి పర్యంతమయ్యారు. సాయిచంద్ మరణం తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటు అన్నారు. ముఖ్యంగా సిద్దిపేట జిల్లాతో సాయి చంద్ కు విడదీయరాని బంధం ఉండేదని, సిద్దిపేటకు ఎప్పుడు వచ్చినా తమను ఆప్యాయంగా పలకరించే వాడని తెలిపారు. సాయి చందు భౌతికంగా మనకు దూరమైన తను పాడిన పాటల రూపంలో బతికే ఉంటాడని, కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కనకరాజు, కౌన్సిలర్లు, బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -గజ్వేల్

అకాల మరణానికి గురైనటువంటి తెలంగాణ ఉద్యమకారుడు కవి గాయకుడు గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయి చందు గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమని దళిత ప్రజా సంఘాలు కన్నీరు పెట్టాయి. గురువారం గజ్వేల్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ నాయకులు తుమ్మ శ్రీనివాస్. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పొన్నాల కుమార్. డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రేగొండ స్వామి. మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి,. మాల మహానాడు రాష్ట్ర నాయకులు చిప్పల యాదగిరి, మాల మహానాడు రాష్ట్ర నాయకులు మన్నె కృపానంద, జిల్లా నాయకులు గలెంక శ్రీనివాస్ ,మాల మహానాడు నాయకులు పాములపర్తి స్వామి, డిపిఎఫ్ జిల్లా కార్యదర్శి వేణు యువజన సంఘాల నాయకులు వినోద్. మిందే నరేష్. యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- గజ్వేల్

తెలంగాణ ఉద్యమకారుడు, కళాకారుడు కవి తెలంగాణ గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయి చందు గుండెపోటుతో చనిపోవడంతో యావత్ తెలంగాణ ప్రజలు గురువారం హైదరాబాదులోని గుర్రం గూడెం వైపు పరుగులు తీశారు. ఇందులో భాగంగానే గజ్వేల్ నియోజకవర్గం లో ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు భారీ సంఖ్యలో గుర్రం గూడకు వెళ్లి సాయి చందు నివాళులర్పించారు. గురువారం తొలి ఏకాదశి అయినప్పటికీ ప్రజా ప్రతినిధులు సాయిచంద్ కు కన్నీటి వీడ్కోలు చెప్పేందుకు వెళ్లి నివాళులర్పించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తో పాటు గజ్వేల్ మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న కళాకారులు కవులు స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక వాహనాల ద్వారా అక్కడికి చేరుకున్నారు. తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపీపీ అమరావతి, జెడ్పిటిసి మల్లేశం, కొండపాక మండల పరిషత్ ఉపాధ్యక్షులు దేవి రవీందర్, కొండపాక మండల పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్, నాచారం మాజీ టెంపుల్ చైర్మన్ కొట్టాల యాదగిరి, కౌన్సిల్ సభ్యులు బాలమణి శ్రీనివాసరెడ్డి, భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్ తోపాటు పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు కదిలి వెళ్లారు.

తెలంగాణ మలి దశ ఉద్యమ కళాకారుడు సాయిచంద్ మృతి తీరని లోటు

నవతెలంగాణ-మిరు దొడ్డి

తెలంగాణ మలిదశ ఉద్యమ కళాకారుడు సాయి చంద్ మృతి తెలంగాణ సమాజానికి తీరని లోటని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు.గుర్రం గూడలో సాయి చంద్ మృతదేహానికి శంకర్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ పిడిఎస్ యు విప్లవ విద్యార్థి ఉద్యమంతో మమేకమై అరుణోదయ కళాకారుడిగా మారి తెలంగాణ మలి దశ ఉద్యమంలో తన ఆట పాట ప్రజా చైతన్యం చెసి ప్రముఖ కళాకారుడు గా మారి పేరు ప్రఖ్యాతులు పొందారని గుర్తు చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్. అంబేద్కర్ త్యాగాన్ని తనదైన శైలి లో అనేక సభలలో చెపుతు ప్రజల కంటనీరు తెప్పించిన కళాకారుడని కొనియాడారు. ఆయన కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని,నాగర్‌కర్నూల్ లో సాయించంద్ విగ్రహాన్ని పెట్టాలని కోరారు.

నవతెలంగాణ-మిరు దొడ్డి

తెలంగాణ ఉద్యమంలో తన పాటల ద్వారా ఎంతో మందిని చైతన్యపరచిన గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థల చైర్మన్ సాయి అకాల మృతి బాధాకరమని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బాలరాజు అన్నారు. సిద్దిపేట జిల్లా మీరుదొడ్డి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి సాయి చంద్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. గుండెపోటుతో సాయి చంద్ మృతి చెందడం విషాదకరమన్నారు. తన పాటల ద్వారా తెలంగాణ ఉద్యమంలో వేలాది మందిని చైతన్యపరిచి ఎంతోమందికి ఆదర్శంగా నిలిచిన గొప్ప ఉద్యమకారుడాని కొనియాడారు. తన పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి, సర్పంచ్ రాములు, ఎంపీటీసీ నరసింహులు, డాక్టర్ రాజు,కుమార్, నితిన్, రాములు, కో ఆప్షన్ సభ్యులు హైమద్, స్వామి లింగం పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ- గజ్వేల్

తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, ప్రముఖ గాయకుడు, ఆత్మీయులు ఉద్యమ కారుడు సాయిచంద్ మరణంపై మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గుండెపోటుతో అకాల మరణం యావత్తు తెలంగాణ ప్రజలను బాధకు గురి చేసిందన్నారు. తన ఆట, పాటతో తెలంగాణ ఉద్యమంలో గొప్ప పాత్ర పోషించి, ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఉద్యమంలో ఆయన పోషించిన పాత్రను తెలంగాణ సమాజం ఎన్నటికీ మరువదన్నారు. భౌతికంగా మన మధ్య లేకున్నా, పాట రూపంలో అందరి గుండెల్లో చిరకాలం నిలిచిపోతారని అన్నారు. ఈ సందర్భంగా తనతో పంచుకున్న ఆత్మీయతను ఎన్నిటికి మర్చిపోలేనిదని అన్నారు. ఇటు ఉద్యమంలో ఎంతో మంది కళాకారులను చేరదీసి తనవంతు పాత్ర పోషించి ఇటు ముఖ్యమంత్రి కేసీఆర్ అయ్యాక రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను పాటల రూపంలో ప్రజల వద్దకు చేర్చడంలో ఆయన పాత్ర మారువలేనిదన్నారు. సాయిచంద్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

విద్యాధికారుల సమాచారం తీసుకోవాలి

నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సంగాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈనెల 21వ తారీకు నుంచి చైల్డ్ కేర్ లీవ్‌లో ఉన్నారని మండల విద్యాధికారి సునీత తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ విద్యార్థి సంఘ నాయకులు మండల విద్యాధికారుల సమాచారం తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోవటం కారణమేమిటి అనేది తెలుసుకోవాలన్నారు.

అలా తెలుసుకోకుండానే పత్రికలకు ప్రకటన వేయడం మంచిది కాదన్నారు. చైల్డ్ కేర్ పర్మిషన్ మండల విద్యాధికారి సునీత, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శోభ నుంచి అనుమతి పొందిన తర్వాత చైల్డ్ కేర్ లీవ్ లో ఉన్నట్లు చెప్పారు. కొన్ని విద్యార్థి సంఘాల నాయకుల నాయకులు వేణు విద్యాశాఖ మండల స్థాయి అధికారులను సంప్రదించకుండా వార్త ఇవ్వడం సమంజసం కాదన్నారు. మహిళ ఉపాధ్యాయుల మనోభావాలను దెబ్బతీయడం మంచిది కాదన్నారు.

పాఠశాలలో పుస్తక పఠనం



నవ తెలంగాణ -గజ్వేల్ : ప్రజ్ఞాపూర్ ప్రాథమిక పాఠశాలలో పుస్తక పఠన ఉత్సవాన్ని కార్యక్రమాన్ని సోమవారం ప్రధానోపాధ్యాయులు మదనాల శ్రీనివాస ఆధ్వర్యంలో నిర్వహించారు. ఒకటి నుంచి 5వ తరగతి వరకు కథల పుస్తకాలను, సరళ పదాలు, సంయుక్తాక్షర పదాలు చదివించినట్లు చెప్పారు. దీంతో పిల్లల పఠనాసక్తి పెరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు ప్రేమలత వెంకటమ్మ బాలస్వామి లైబ్రరీ కోఆర్డినేటర్ సునీత పాల్గొన్నారు.

Date: 27/06/2023, Edition: MEDAK, Page: 1
Source : https://epaper.navatelangana.com/

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

నవతెలంగాణ-గజ్వేల్

రాబోయే రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయం అని యువజన కాంగ్రెస్ గజ్వేల్ మండల అధ్యక్షులు యేర్ల రాజశేఖర్ రెడ్డి అన్నారు గురువారం తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన యేర్ల రాజశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా శివసేనరెడ్డి, సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి చేతుల మీదుగా గజ్వేల్ మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో గజ్వేల్ మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపి రాబోయే రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి యువతను చైతన్య పరుస్తా అని అన్నారు. రాబోయే రోజుల్లో కేంద్రంలో మరియు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని, వేలమంది యువకుల బలిదానంతో ఏర్పడ్డ తెలంగాణలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని యువతకు ఉపాధి కల్పనలో ప్రభుత్వం విఫలం అయిందని డబుల్ బెడ్ రూమ్ ముచ్చట



అటకెక్కిందని, నిరాశ నిస్పృహలతో ఉన్న తెలంగాణ రాష్ట్రానికి రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ప్రజా రంజక పరిపాలన సాగిస్తుందని అన్నారు. వచ్చే నేల జూలై 5 వ తేదీ న గజ్వేల్ లో నిర్వహించే యువజన కాంగ్రెస్ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని, గజ్వేల్ నియోజకవర్గంలోని యువత గ్రామ గ్రామాల నుండి తరలిరావాలని పిలుపునిచ్చారు.

గ్రామ గ్రామానికి పూర్తి స్థాయిలో ఆర్టీసీ సేవలు

- గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డీఎం సురేఖ.

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ఆర్టీసీ సేవలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి మరింత ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకుంటున్నామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ బి సురేఖ అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు గ్రామ అధికారులను నియమించడం జరిగిందన్నారు. జాలిగామలో జరిగిన సభలో విలేజ్ బస్ ఆఫీసర్‌గా జయేందర్ రెడ్డిని నియమించినట్లు తెలిపారు. ఆర్టీసీ సంస్థ అందిస్తున్న రాయితీలు, పాసులు, శుభకార్యాలకు ఆర్టీసీ బస్సులను బుక్ చేసుకోవడం వంటి సౌకర్యాలకు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ అన్ని విధాల వారికి చేదోడువాదోడులా ఉండేలా ఎండి సజ్జనార్ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.



ఏవైనా సమస్యలు ఉన్నా గ్రామస్థుల వద్దకే వచ్చి పరిష్కరిస్తామన్నారు. మహిళలకు వృద్ధులకు ఉపయోగపడే టీ9, టీ60 గురించి వివరంగా గ్రామ ప్రజలకు తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివయ్య, ఎంపీటీసీ రాజిరెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

నవతెలంగాణ-చేర్యాల

సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థికంగా లేని పేదలకు వరం లాంటిదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ అన్నారు. మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన మలిపెద్ది జగయ్య కు మంజూరైన రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును గురువారం కిరణ్ కుమార్ అందజేశారు.సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించిన నాగపురి కిరణ్ కుమార్, మంత్రి హరీశ్ రావు, సీఎం కేసీఆర్ కు బాధితుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రంగు శివశంకర్, ఎస్ఎంసి చైర్మన్ బందారం అంజయ్య, వార్డు సభ్యులు రంగు సుభాష్, బండారి కిష్టయ్య, బండారి మల్లయ్య మల్లిపెద్ది



జయమ్మ, నాయకులు రంగు తిరుపతి, మంతెన హనుమారెడ్డి, రంగు శంకర్, మల్లిపెద్ది రమేష్, రంగు అజయ్ కుమార్, బొందిలి నరసింగ ప్రసాద్, మలిపెద్ది బాలరాజ్ ,చింతల వేణు, ఉదయ్ కుమార్ పచ్చిమడ్ల సాయి కిరణ్, గుండె అజయ్, తీగుళ్ల నాగరాజు, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

సాయిచంద్ ఆత్మ శాంతించాలి

నవతెలంగాణ-నంగునూరు

తెలంగాణ ఉద్యమకారుడు, ప్రముఖ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయి చంద్ మరణం తీరని లోటని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్, సొసైటి చైర్మన్ కోల రమేష్ గౌడ్, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు గోవిందారం రవి తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో సాయిచంద్ లక్షలాది మందిని ఉర్రూతలూగించాడన్నారు. నేడు స్వరాష్ట్ర అభివృద్ధి విధానాన్ని ప్రజలకు పాట రూపంలో చెబుతున్న గొంతుక మూగబోయిందన్నారు. తెలంగాణ ఉద్యమ గాయకుడు, అత్యంత ఆత్మీయుడు, సాయిచంద్ మృతి అత్యంత బాధాకరమన్నారు. వ్యక్తిగతంగా, పార్టీ పరంగా తీరని లోటన్నారు. సాయిచంద్ భౌతికంగా మనమధ్య లేకున్నా పాట రూపంలో, తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర రూపంలో అందరి గుండెల్లో చిరకాలం నిలిచే ఉంటారన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

ప్రజలకు మాయమాటలు చెబుతున్న కేసీఆర్

- గజ్వేల్ కాంగ్రెస్ ఇంచార్జి ప్రమోద్ కుమార్

నవతెలంగాణ -గజ్వేల్ : మాయమాటలతో రెండుసార్లు అధికారంలో ఉన్న కేసీఆర్‌పై రాష్ట్రం, గజ్వేల్ నియోజకవర్గం ప్రజలు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కార్యకర్తలు ఏకమై పోరాటానికి సిద్ధం కావాలని గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రమోద్ కుమార్ అన్నారు. గజ్వేల్ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నివాసంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసపూరిత మాటలతో ప్రజలను మోసం చేస్తూ కేసీఆర్ అధికారంలోకి వస్తున్నారని మొదటిసారి గెలిచినప్పుడు గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఇంకా ఏదో చేస్తారని గొప్పలు చెబుతూ నియోజవర్గ ప్రజలు మోసం చేస్తున్నారని , వచ్చే ఎన్నికల్లో ఆయన మాయమాటలు నమ్మే స్థితిలో గజ్వేల్ ప్రజలు లేరని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి ఆరేండ్లైన ఇంతవరకు లబ్ధిదారులకు అందలేదని అన్నారు. పార్టీ నాయకుల వద్ద విభేదాలుంటే చర్చించుకోవాలని, అధిష్టానం ఆదేశాలతోనే జిల్లా, నియోజకవర్గ



కేంద్రాల్లో జిల్లా అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ ఆదేశాలకు భిన్నంగా వ్యవహరిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని నియోజకవర్గ ఇన్చార్జి ప్రమోద్ కుమార్ అన్నారు. కార్యక్రమంలో పార్టీ పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి , పార్టీ సీనియర్ నాయకులు తోట ముత్యాలు , కొండపాక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విరుపాక శ్రీనివాస్ రెడ్డి, గజ్వేల్ అధ్యక్షుడు మల్లారెడ్డి , వర్గల్ అధ్యక్షుడు సందీప్ రెడ్డి, మనోహర బాద్ మల్లారెడ్డి , రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి అంజి యాదవ్, ఉప సర్పంచ్ శివా రెడ్డి , మాజీ ఎంపిటిసి సదానందం , సంతోష్,మస్తాన్, నాయకం శ్రీనివాస్, కరుణాకర్ , టిల్లు రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.